JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్థుల ప్రపంచం

ఆగస్టు 2024



అందరి ద్వారా తృణీకరించబడి,
నిర్లక్ష్యం చేయబడిన పరిస్థితిలో
ఉండే మిమ్మల్ని:
దేవుని ప్రణాళికను నెరవేర్చుటకు
తెలుసుకొనుట ఎలా...

## దేవుని ఎంపిక!



# చిప్పలో ముత్యం

# బర్నబా


యవ్వనస్థులకు నా యొక్క ప్రియమైన శుభములు, చిప్పలో ముత్యము అనే శీర్షికలో ఈ నెల మనము చూడబోయే దైవజనుడు బర్నబా. ఈయన యొక్క పేరు యోసేపు, కాని అపోస్తలులద్వారా 'ఆదరణ పుత్రుడు' అని అర్థముకలిగిన "బర్నబా" అని పిలబడినారు (అపోస్తలుల, 4:36). ఈయన కుప్ర దీవినుంచి వచ్చిన ఒక లేవీయుడు. బర్నబాను గురించి లేఖనము చెప్పుచున్నప్పుడు ఇతడు "అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు" (అపోస్తలుల. 11:24) అని తెలియజేయుచున్నది. ఇంకా ఇతను ఉపవాసము చేసి ప్రార్థించే వాడిగాను ఉన్నారు.

అపోస్తలుడైన పౌలు యేసు క్రీస్తుని తన స్వంత రక్షకుణిగా అంగీకరించిన తరువాత, శిష్యులతో కలుసుకొనుటకు చూశారు. కాని శిష్యులు తమవద్ద చేర్చుకొనలేదు. ఆ సమయములో ఆదరణ పుత్రుడు అని అర్థము కలిగిన బర్నబా, పౌలును చేర్చుకొని, తరువాత అపోస్తలులవద్దకు తీసుకొని వెళ్లేను. దానికి తరువాత దేవుడు పౌలును శక్తివంతముగా ఉపయోగించుటను చూసిన బర్నబా తగ్గింపు మనస్సుతో తెలుసుకొని ముదిరిన క్రైస్తవునిగా ఉన్నారు.

బర్నబా మిక్కిలి దాహము కలిగిన సేవకుడుగ ఉన్నారు. ఇతని కాలపు పరిచర్య మరియు వెళ్లిన స్థలమంతా సంఘము వారికి బుద్ధి చెప్పే పరిచర్యను చేయుచు వచ్చారు. అదిమాత్రమే కాకుండా తాను కూడ సాక్ష్యము కలిగిన ఒక జీవితమును జీవించెను. బర్నబా దేవుని వాక్యమును చెప్పుటలో ఎటువంటి నామోషీలేకుండా, ధైర్యముగా సువార్తను ప్రసంగము చేయుచు వచ్చెను. దాని ఫలితముగా బర్నబా ద్వారా దేవుని యొక్క శక్తి తెలియజేయబడినది. పౌలు యొక్క మొట్ట మొదటి మిషనరీ పరిచర్యలో, బర్నబా పౌలుతో సహపరిచారకుడుగా వెళ్లారు. వెళ్ళిన స్థలములలో అంతా దేవుని చిత్తమును పూర్తిగా చేసి ముగించెను.

దీనిని చదివే యవ్వనస్థులారా, బర్నబా తన పేరుకు ఆది పరిశుద్ధ సంఘములో ఆదరణ కుమారునిగా ఉన్నారు. తనకు ఎటువంటి బాధ్యత ఇచ్చినను అందులో దేవునియొక్క మహిమను బయలుపడునట్లు చేశారు. ఈ కాలములో మనము బర్నబావలే లేచి సంఘములను ధృఢపరచుకొని, సాక్ష్యము కలిగిన జీవితమును జీవించుటకు దేవుని చిత్తమును పూర్తిగా నెరవేర్చుటకు మనలను కూడ ప్రభువు వద్ద అప్పగించుకొనెదముగాక!





## ప్రధాన ద్వారము

# నిన్ను ఎన్నుకొన్నాను!!

నాకు మిక్కిలి ప్రియమైన యవ్వన కుమారుడా(ర్తె),

యేసు క్రీస్తు మధురమైన నామములో నా యొక్క ప్రియమైన శుభములు! సంవత్సరములో 7 నెలలను దాటుకొని 8వ నెలలో మనల్ని ప్రవేసింపజేసిన దేవునికి స్తోత్రము కలుగునుగాక. ప్రతినెల ఈ యవ్వనస్థుల ప్రపంచము పత్రిక ద్వారా ప్రభువు మిమ్మల్ని బలపరచుచు వచ్చుచున్నారు అని నేను విశ్వసించుచున్నాను. ఈ నెల దేవునియొక్క ఎంపిక ఎటువంటిది అని చూడబోవుచున్నాము.

దేవుని యొక్క ఎంపిక ఎల్లప్పుడు భ్రమింపజేసేది. ఆయన చిన్నవానిని క్రిందనుండి లేవదీసి, దీనుని కుప్పనుండి హెచ్చించును. వానిని రాజులతోను, ప్రభువులతోను కూర్చొనబెట్టును. ఆయన హేబేలును ప్రేమించి అతని కానుకను అంగీకరించెను; కాని కయీను బలిని అంగీకరించకుండా. ఆయన 'నేను యాకోబును ప్రేమించాను, ఏశాను ద్వేషించాను' అనుచున్నాడు. దేవుడు ఎన్నుకొనిన అందరు వ్యక్తులును బలహీనులు, కొరత కలిగినవారు, నిర్లక్ష్యం చేయబడినవారు, తృణీకరించబడినవారు. వారి జీవితములో లోపములు ఉండినను, దేవునిని హద్దులేకుండా ప్రేమించి ఆయనను విశ్వసించారు.

ఇలా ప్రపంచం పనికిరాదు అని ఎవరెవరిని తృణీకరించినదో, ప్రభువు వారిని గుండెలమీద హత్తుకొని, వారి జీవితమును మార్చి క్రొత్తదైన ప్రారంభమును ఇచ్చును. యావత్తు ప్రపంచాన్నికి సువార్తను వ్యాపింపజేయుటకు యేసు క్రీస్తు 12 శిష్యులను ఎన్నుకొన్నారు. వారిని నమ్మారు. వారి ప్రతిఒక్కరు శాస్త్రజ్ఞులు కాదు, ఆధ్యాత్మికత కలిగిన వారు కాదు; సామాన్య జాలరి వృత్తి చేయువారు. కాని, వారి మీద నమ్మకముంచి వారిని ఎన్నుకొన్నారు. జ్ఞానులను సిగ్గుపరచులాగున, దేవుని హృదయములో పిచ్చివాళ్లను ఎన్నుకొన్నారు. బలముకలిగిన వారు సిగ్గుపరచబడులాగున దేవుని హృదయములో బలహీనులను ఎన్నుకొన్నారు. అల్పులుగ ఎంచబడిన మనలను దేవుడు ఎన్నుకొనినందువలన, 'నన్ను దేవుడు ఎన్నుకొన్నారు' అని మనము గర్వపడకూడదు. అది ఆయన యొక్క కృప. "నా యందు నీకు కృప కలిగినది" అని మోషేకు దేవుడు చెప్పుచున్నాడు. నేడు ఆయన యొక్క చిత్తమును, మీ ద్వారా నెరవేర్చుటకు దేవుడు మిమ్మల్ని ఎన్నుకొన్నారు. ఇప్పుడు వ్యాపిస్తున్న ఉజ్జీవ పనికొరకు దేవుడు నిన్ను ఎన్నుకొన్నారు, అభిషేకించి, బలమును, వరములను ఇచ్చినందువలన.

నీవు లేచి ప్రకాశించుటకొరకును లేచి వెలుగొందుటకును!



**మీరు దేవుని ఎన్నుకొనలేదు,**
**ఆయనే మిమ్మల్ని ఎన్నుకొని తనయొక్క శ్వాసను,**
**తనయొక్క చేతి వ్రేలుగాను ఉపయోగిస్తున్నారు.**
**నీ యొక్క ప్రతి పని, ప్రయత్నము దేవునిని ముఖ్యపరచి**
**ఆయన చిత్తమును నెరవేర్చేవారిగా పనిచేయుట మాత్రమే! నిన్ను ఆయన ముందుగా ఎంపికచేసినది,**
**నీ ద్వారా ఒక గుంపు యవ్వనస్థులను, సైన్యముగా లేపుటకును, ఉజ్జీవమును ప్రపంచమందంతటా వ్యాపింపజేయుటకు మాత్రమే అన్నదానిని మరచిపోకుండా, గ్రహించి పనిచేయి!**

క్రీస్తు పరిచర్యలో
మోహన్ సి. లాజరస్

# బూడిదనుంచి అలంకరణ..!!



యేసయ్యను ఎరుగని కుటుంబములో జన్మించి, చిన్ననాటినుంచే పెద్దల ఆప్యాయత లేకుండా, యవ్వన ప్రాయంలో, అందరి ద్వారా ద్వేషింపబడి చెత్త ఏరుకునే వృత్తిని చేసి. సినిమా సంగీత దర్శకుడు కావలెనన్న కలతో చాలా శ్రమలు, అవమానములు పొందుకొని. అందులో సాధించలేని స్థాయిలో ఉండిన సమయములో. యేసు క్రీస్తు యొక్క ప్రేమను ఎరిగి, రక్షించబడి, నేడు పాటల ద్వారా దేవుని యొక్క నామమును మహిమ పరచుచున్నటువంటి అహరోను బాలాతో ఒక ఇంటర్వ్యూ.



**మీ యొక్క కుటుంబము మరియు చిన్ననాటి ప్రాయమును గురించి చెప్పండి?**

నేను కళ్ళకురుచ్చిలో గల పుదుపట్టి అనబడే గ్రామములో, యేసయ్యకు, మాకు సంబందమే లేని ఒక కుటుంబములో జన్మించాను. నాకు 2 చెల్లెల్లు, ఒక తమ్ముడు కలరు. నేను 5 వయస్సు వరకు మాత్రమే నా యొక్క తల్లిదండ్రులతో ఉన్నాను. దాని తరువాత పెద్దమ్మ ఇంట్లో నన్ను వదిలివేసి నా తల్లిదండ్రులు ఢిల్లీ పట్టణమునకు వెళ్ళిపోయారు. నేను మా గ్రామములో గల పాఠశాలలో చదివాను. మధ్యాహ్న భోజనము దొరుకుంది అని పాఠశాలకు వెళ్ళాను. ఆ భోజనములో పురుగు పుట్ర ఉంటుందే తప్ప, ఎటువంటి రుచి ఉండదు. అయినను, దానిని అంతా తీసి వేసి సంతోషముగా తినేవాడిని. పెద్దమ్మ ఇంట్లో ప్రతిరోజు లేచిన వెంటనే పేడ ఎత్తితేనే ఆరోజు నాకు భోజనము (పాత గంజి లేద ఒక గ్లాసు జావా) దొరికేది. వివాహము, చెవిపోగు అలా ఏదైన function వచ్చినట్లయితేనే మంచి భోజనము తినే వాడిని. సెలవు రోజులలో పశువులు మేపవలెను. ఇటువంటి పరిస్థితిలో కన్నవారి ప్రేమ కొరకు ఎక్కువగా వేచియుండేవాడిని.



**మీ యొక్క చిన్ననాటి ప్రాయమును గురించి తలచుకుంటేనే చాలా బాధగా ఉన్నది. సరే, యేసయ్యను ఎరుగని కుటుంబములో జన్మించిన మీరు ఎలా యేసయ్యను తెలుసుకున్నారు?**




నేను 7వ తరగతి చదువుచున్నప్పుడు మా యొక్క గ్రామములో Sunday class పరిచర్య చేసిన కాంతిమది అనబడే అమ్మగారు, ఒక రాత్రి చిన్న పిల్లలను కూర్చోబెట్టి బైబిలు కథలను నేర్పిస్తున్నారు. అప్పుడు నేను కూడ వెళ్ళి కూర్చొన్నాను. నోవా మరియు పడవను గురించిన కథను నేర్పించారు. అప్పుడే మొట్టమొదటి సారిగా యేసయ్యను గురించి విన్నాను. నాటి నుంచి Sunday class వెళ్ళుటకు ప్రారంభించాను. అక్కడా ఇలాంటి ఎక్కువ కథలు మరియు పాటలు నేర్చుకున్నాను. ఇలా కొంచెం కొంచెముగా యేసయ్యను గురించి నేర్చుకున్నాను. Sunday schoolకు వెళ్ళుటకు ప్రారంభించిన కొద్ది రోజులలోనే, "నీరింద్రి వాయ్‌వేదు ఇరైవా" అనే పాటను ఒక సువార్త కూడికలో stageమీద పాడమని బోధకుడు అవకాశమిచ్చారు. అదే నేను పాడిన మొదటి క్రైస్తవ పాట. అప్పుడే బాగా పాడుచున్నట్లుగా అందరు నన్ను ప్రోత్సహించారు.

**సూపర్...7వ తరగతి చదువుచున్నప్పుడే పాడుటకు ప్రారంభించారు... మీ యొక్క యవ్వన ప్రాయములో ఏమేమి కోరికలు ఉండేది?**

మనిషిగా పుట్టిన అందరికి జీవితములో ఏదో ఒకటి సాధించాలి అనే కల ఉండేటట్లుగానే, నాకు నా యొక్క చిన్ననాటినుంచే సినిమాలో సంగీత దర్శకుడిని కావాలి, అనే కోరిక ఉండేది. ఆ రోజులలో ఏ ఒక్క క్రొత్త సినిమా విడుదలయినను అందులో ఉండే పాటలు పుస్తకము ఒక రూపాయికి దొరికేది. కాబట్టి నేను ఏ సినిమా వచ్చినను, ఒక రూపాయినిచ్చి కొని, పాఠశాలలో పాఠము జరుపుచున్నప్పుడే, పాఠ్యపుస్తకములో లోపల ఉంచి, పాటను కంఠస్తము చేసేవాడిని. ఇలా ఇంట్లో చాలా పాటల పుస్తకములకు అమర్చి ఉంచేవాడిని.

**ఒకే పాస్టరు... 5 సంవత్సరములో కన్నవారికి దూరమయిన మీరు మీ యొక్క కుటుంబమును కలుసుకున్నారా?**

9వ తరగతి చదివేసి ఢిల్లీ పట్టణమునకు కన్నవారి వద్దకు వెళ్ళాను. అక్కడ నా యొక్క కుటుంబము చెత్త ఏరుకునే వృత్తిని చేయుచున్నారు. నేను కూడ వారితో కలిసి ఆ పనిని చేయుటకు ప్రారంభించాను. అక్కడ మాకు ఒక ఇల్లు లేదు. ఒక చిన్న గుడారమును వేసుకొని జీవించుచు వచ్చాము. ప్రతిరోజు ఉదయము 5 గంటలకు లేచి ఎక్కడంతా బాటిల్స్ ఉంటుందో దానిని ఏరుకొని అంగట్లో వేసి, అందులో వచ్చే ఆదారము ద్వారానే మా యొక్క జీవితమును గడుపుచువచ్చాము. చెత్త ఏరుకునే వారిని ఎవరు మతించరు. ఒక పిచ్చి వానివలెనే ఉండేవాడిని. మేము కుటుంబముగా చెత్తను ఏరుకొనుట, బిక్షమెత్తుకొనుటయే మా యొక్క వృత్తిగా ఉండేది. 4 సంవత్సరములు నేను నా కన్నవారివద్ద అక్కడ ఉన్నాను.



**సరే... 9వ తరగతి వరకు చదివేసి, యవ్వన ప్రాయములో ఈ వృత్తిని చేసేటప్పుడు మీకు కష్టముగా లేదా?**

చిన్న వయస్సులో ఆ జీవితము మాకు వసతిగానే ఉండేది. చదువు వద్దు, చెత్త ఏరుకునే సమయము తప్ప మిగిలిన సమయమంతా ఆట్లాడుకో వచ్చును కావున కష్టము తెలియలేదు. ఎదిగే కొలది కొద్ది సమయములలో నా యొక్క భవిష్యత్తు ఏమవ్వబోవుచున్నదో అని చింతగా ఉండేది.



సినిమాలో చేరుటకో, సంగీత దర్శకుడు అగుటకో చదువు అవసరము లేదు అని నన్ను నేనే ఓదార్చుకుని, చదువును కొనసాగించుటకు ఇష్టము లేదు. కాని నా యొక్క మామ గారియొక్క వివాహము కొరకు 2008వ సంవత్సరము తమిళనాడుకు వచ్చిన తరువాత చెత్తను ఏరుకునే వృత్తి నాకు నచ్చలేదు. అందుచేత నేను ఢిల్లీకి తిరిగి వెళ్లకుండా ఇక్కడే ఉండిపోయాను. కొద్ది రోజులకు తరువాత నేను కేరళకు వెళ్లి ఒక సంచిని కుట్టే కంపెనీలో పనికి చేరి, అక్కడ ఒకటిన్నర సంవత్సరములు పనిచేసాను.

**సరే... దానికి తరువాత సంగీత దర్శకుడు కావలెనన్న కోరికను కొనసాగించారా? ఎలా రక్షణ అనుభవమును పొందుకొన్నారు?**

కేరళలో నేను చేస్తూ వచ్చిన పని మిక్కిలి కఠిణముగా ఉండినందువలన, సంగీత దర్శకుడు కావలెనన్న కోరిక ప్రారంభమయి, 2009వ సంవత్సరము నా స్నేహితుని ద్వారా వేసుకున్న బట్టతో, చేతిలో ఒక పైసా కూడా లేకుండా చెన్నైకి వచ్చి, అక్కడ ఒక వైద్యశాల canteenలో ఉద్యోగమునకు చేరాను. నేను Sunday classలో నేర్చుకున్న విషయములు, నేను ఎదిగే కొలది అది కూడ నాలో ఎదుగుటకు ప్రారంభించింది. నాకు ఏదైన సమస్యలు, కష్టములు వచ్చేటప్పుడు నాకు తెలిసినది యేసు మాత్రమే. ఆయననే నేను పిలిచేవాడిని.

ఒక రోజు నేను బస చేసిన గదిలో పక్కలో గల ఆలయమునుంచి, ఉదయము పనికి వెళ్లేటప్పుడు "నేడు మొదలుకొని నేను నిన్ను ఆశీర్వదించెదను" అని వాక్యము ధ్వనించింది. ఆ వాక్యము నాటో మాట్లాడినది నాడు పనికి వెళ్ళినప్పుడు ఆ వైద్యశాలలో చికిత్స పొందుకొని వచ్చిన ఒకరు discharge అయి వెళ్ళునప్పుడు నన్ను పిలిచి నా వద్ద 200 రూపాయలు ఇచ్చివేసి. "నీకు ఈ డబ్బు ఇవ్వాలి అని నాకు తోచినది, అందుచేతనే ఇచ్చుచున్నాను" అని చెప్పారు. ఆ రోజే యేసు నాకు మొదటి అద్భుతమును చేశారు. చిన్న చిన్న అద్భుతములు చేయుటకు ప్రారంభించిన వెంటనే, అవసరము కొరకు మాత్రము తప్పకుండా ఆలయమునకు వెళ్ళుటకు ప్రారంభించాను. అయినను సినిమా ఆశ నన్ను వదిలి పోలేదు. సంగీత దర్శకుడిని కావలెనని కోడంబాక్కములో ఒక హోటళులో పనికి చేరాను. అక్కడ పని చేస్తూనే చాలా సినిమా కంపెనీల వద్ద అవకాశమును అడిగి వచ్చేవాడిని. ఈ పరిస్థితిలో 2011వ సంవత్సరము నేను బాప్తిస్మము పొందుకొన్నాను.

**సూపర్.. బాప్తిస్మమును పొందుకొన్న మీరు యేసయ్యకొరకు ఏమి చేయుటకు ప్రారంభించారు? పరిచర్య ఆహ్వానమును ఎలా, ఎప్పుడు పొందుకొన్నారు?**



2012వ సంవత్సరము నాకు వివాహము జరిగినది. వివాహమునకు తరువాత నా యొక్క స్వంత ఊరికి వెళ్లి అక్కడ ఒక Mobile అంగడిని ప్రారంభించి వ్యాపారము చేస్తూ వచ్చాను. ఊరిలోనికి



వెళ్ళిన తరువాత తప్పకుండా ఆలయమునకు వెళ్ళి, దేవునితో గల సంబంధములో ఎదుగుటకు ప్రారంభించాను. ఒక రోజు మా యొక్క సంఘములో బోధకుడు నా వద్ద చిన్న పిల్లల పరిచర్య బాధ్యతను అప్పగించి, చిన్న పిల్లలకు పాటలు నేర్పించమని చెప్పారు. నేను ఆ పరిచర్య నిజాయితీగా భారముతో పూర్తి అంకితభావముతో చేయుటకు ప్రారంభించాను. దీనికి మధ్యలో నేను నిర్వహిస్తున్న మొబైల్ అంగడి ద్వారా ఎక్కువ అప్పులు ఏర్పడినందువలన, మరలా ఏదైన పనిని చూసుకొని అప్పును తీర్చేయవచ్చును అని నేను భార్య పిల్లలతో చెన్నైకు వచ్చాను. ఉద్యోగమును చేసి ఎలాగైన అప్పును పూర్తిగా తీర్చివేసి, ఊరిలోనికి తిరిగి వచ్చి mobile అంగడిని మరలా మంచిమార్గములో నిర్వహించవలెను అనే ఉద్దేశముతో నేను చెన్నైకు వెళ్లాను. 2016వ సంవత్సరము ఒక రోజు "నీవు కలిగియున్న బలముతో వెళ్లు" అని ప్రభువు నాతో మాట్లాడారు. ప్రభువు పరిచర్యకు పిలుస్తున్నారు అనే విషయము అప్పుడు నాకు తెలియలేదు. ప్రభువు మొట్టమొదటి సారిగా నన్ను పరిచర్యకు పిలిచిన పిలుపుకు నేను లోబడనొల్లకపోయాను. అదే సంవత్సరము అభిషేకమును పొందుకొన్నాను. దానికి తరువాత ఎవరిని చూసిన యేసయ్య యొక్క ప్రేమను గురించి చెప్పవలెను అనే భారము నన్ను నిర్బంధిస్తూ వచ్చేది. ఆ భారము, 'ప్రభువుకొరకు ఏదో ఒకటి చేయవలెను' అని నాలో ఒక వైరాగ్యమును ఇచ్చినది. 'నేను చెత్తను ఏరుకొనుచున్నాను' అని ఎవరి వద్దను ప్రారంభములో చెప్పుకునే వాడిని కాదు. దానిని చెప్పేందుకు నాకు అసహ్యకరముగా ఉండేది. అప్పుడే నేను పరిశుద్ధగ్రంథములో "వారిని మంటిలోనుండి యెత్తువాడు ఆయనే లేమిగలవారిని పెంటకుప్ప మీది నుండి లేవనెత్తువాడు ఆయనే." (1 సమూయేలు 2:8) అనే వాక్యము నా కొరకే వ్రాయబడియున్నది అని గ్రహించి, దానికి తరువాత ధైర్యముగా నా యొక్క సాక్ష్యమును చెప్పుటకు ప్రారంభించాను.

### ఆత్మ భారమును పొందుకొని యేసయ్య కొరకు ఏదైన చేయవలెను అని యుండిన మీరు సంపూర్ణ సమయ పరిచర్యకు వచ్చారా?

2017వ సంవత్సరము నూతన సంవత్సరపు ఆరాధన జరుగుచున్నప్పుడు, "నీవు అప్పుల సమస్యతో చెన్నైకి వచ్చియున్నాను అని నీవు తలంచుచున్నావు; కాని నీవు అప్పులతో రాలేదు, నేనే నిన్ను తీసుకొని వచ్చాను, నీవు దేనిని కోల్పోయావో దానిని నేను ఇచ్చేదను, అందుకే నిన్ను ఎడారి మార్గమున నడిపించాను" అని ప్రభువు నాతో మాట్లాడారు. వెంటనే నాకు ఒక నమ్మకము వచ్చింది. నాకు పరిచర్య చెన్నైలోనే అన్నదానిని తెలుసుకొని, మొబైల్ అంగడిని మొత్తముగా మూసివేసాను. సినిమాలో సంగీత దర్శకుడిగా కావలెనన్న కోరికతో ఉండిన నా వద్ద ప్రభువు మాట్లాడారు. "క్రైస్తవ పాటలు పాడేటప్పుడు ప్రభువును హెచ్చించి పాడవలెను, సినిమా పాట పాడేటప్పుడు మనిషిని లేదా సాతానును హెచ్చించి పాడవలెను, "నీవు ఎవరిని హెచ్చించబోవుచున్నావు?" అని అడిగిన వెంటనే నేను ఆ రోజు నన్ను అప్పగించుకొని, నేను వ్రాసియుంచియున్న అన్ని పాటలను చించివేసి, 'ఇక మీదట సినిమాలో సంగీత దర్శకుడిగా ప్రయత్నించను' అని అప్పగించుకున్నాను. అప్పగించుకున్న రోజునుంచి యేసయ్యను గురించిన పాటలు వ్రాయుటకు కృపను అనుగ్రహించుచున్నారు. "మీరు

> "ఇంటి అద్దె చెల్లించుటకు కాలేదు, బైబిలు తీసుకొని వెళ్ళుచున్నావు" అని మిక్కిలి కేవలముగా మాట్లాడి ఇంటిని ఖాళీ చేయమన్నారు.

మాత్రము నాతో లేకుండిన యెడల" అనే పాటనే దేవుడు నాకు మొట్టమొదటి సారిగా ఇచ్చారు.

**సూపర్... అప్పగించిన తరువాత మీ జీవితము ఎలా ఉండినది?**

ప్రారంభములో చిన్న చిన్న విషయములకు కూడ వెంటనే సమాధానము లభించింది. కాని ఎక్కువ అప్పులు ఉండినప్పుడు ప్రభువు వైపు చూచినప్పుడు, సమాధానము రాలేదు. భార్యా పిల్లలను వదిలి ఎక్కడికైన పారిపోదాము అని తలంచిన రోజులు అనేకము. "ఇంటి అద్దె చెల్లించుటకు కాలేదు, బైబిలును తీసుకొని వెళ్ళుచున్నావు" అని మిక్కిలి కేవలముగా మాట్లాడి ఇంటిని ఖాళీ చేయమన్నారు. నా స్నేహితుడు ఇంకొక ఇంటిని చూసారు. అందులో మోకరిల్లి ప్రార్థించినప్పుడు, "జీవమునిచ్చే మాటలు నీవద్ద కలదు" అన్నటువంటి పాటను అనుగ్రహించారు. ఆ పాట నేటికి అనేకులకు ఆశీర్వాదకరముగా ఉంటున్నది. ఇలా ప్రభువు కష్టమైన మార్గములో ఉండేటప్పుడే ప్రభువు అనేక పాటలను అనుగ్రహించి నన్ను ఓదార్చారు.



**ఇన్ని శ్రమల మధ్యలో చేయి వదలకుండా నడిపించిన ప్రభువుకు పూర్తి సమయముగా పరిచర్యను చేయుటకు ఎప్పుడు ప్రారంభించారు?**

2018వ సంవత్సరము ఆహ్వానమును రూఢిపరచుకొని, Omega Ministries అనే పరిచర్యను ప్రారంభించుటకు దేవుడు కృపను దయచేశారు. మొదటగా నేను చర్చిని ప్రారంభించినప్పుడు 10 మంది కూర్చొనదగిన ఒక స్థలమును అనుగ్రహించారు. మరల క్రమక్రమముగా హెచ్చించి నేడు కోడాంబాక్కములో 250 మంది కూర్చొనదగిన స్థాయికి ఒక ఆలయమును అనుగ్రహించి దేవుడు ఆశీర్వదించియున్నారు. నా భార్య నాకు పరిచర్యలో మిక్కిలి సహాయకరముగా ఉన్నారు. ప్రభువు మాకు 3 పిల్లలను ఇచ్చియున్నారు.

**అద్భుతము... ప్రభువు మీకు అనుగ్రహించిన పాటలు అనేకులకు ఆశీర్వాదకరముగా ఉంటున్నది. ప్రత్యేకముగా "నా పిండమును చూచారయ్యా" అనే పాట viral అయి అందరి హృదయమును ఆకర్శించియున్నది. ఆ అనుభవమును చెప్పుటకు అవుతుందా?**

"నా పిండమును చూచారయ్యా" అనే పాట record చేయుటకు ధనము లేకుండా, నా వద్ద ఉండిన ఒకే బైకును అమ్మి తక్కువ ధరకు అమ్మి record చేశాను. మే నెల shoot చేసి సెప్టెంబరు నెల వరకు పాట విడుదల కాలేదు. అప్పుడు 'ప్రభువా, నాకు పాటనంతా ఇవ్వకండి, ధనము ఉండే వారి వద్ద ఇవ్వండి' అని చెప్పాను. కాని ప్రభువు ఆయన యొక్క మాటల ద్వారా ఓదార్చి ఆ పాట విడుదలగుటకు సహకరించి, 8 నెలలో 9 మిల్లియన్ views పొందుకొనుటకు కృపనందించారు. ఇంకా పాటలను వ్రాయుటకు కృపను దయచేయుచున్నారు. ఇంతవరకు 50కన్నా ఎక్కువ పాటలను ప్రభువు నాకు అనుగ్రహించి, 13 పాటలను విడుదల చేయుటకును కృపను దయచేశారు.

**యవ్వనస్థులకు ఏమి చెప్పదలచుచున్నారు?**

ప్రియమైన యవ్వనస్థులారా! నేటికి "ఎవ్వరు నన్ను గౌరవించడము లేదు, అందరి ద్వారాను తృణీకరించబడిన పరిస్థితిలో ఉన్నాను" అని కలతచెందుచున్నారా? సొమ్మసిల్లి పోకండి! ఎవ్వరినైన హెచ్చించుటకును గొప్పచేయుటకును యేసయ్య ద్వారా అవుతుంది అనేదానికి నేనే సాక్ష్యము. ప్రేమ కొరకు పరితపించి, సరైన భోజనము లేకుండా, చెత్తను ఏరుకొని జీవితమును సాగదీస్తున్న నన్ను, తన యొక్క ఉన్నత సేవకొరకు విభజించి ప్రభువు ద్వారా హెచ్చించుటకు అవుతుంది అంటే, మిమ్మల్ని కూడా ఖచ్చితంగా హెచ్చించి ఆశీర్వాదకరముగా ఉంచును. కాని దానికి మీరు దేవుని చిత్తమునకు అప్పగించుకొని ఆయన సమయము వచ్చువరకు వేచియుండవలెను. ప్రభువు మిమ్మల్ని కొట్టి రూపొందించుటకు స్థానమివ్వవలెను. అప్పుడు మిమ్మల్ని మేలిమి బంగారుగా మార్చి అలంకరించి అందము చూడును.

# బంగారు మహిళా



**ప్రియమైన యవ్వన సాధకులకు నా యొక్క ప్రియమైన శుభములు! మన జీవితములో విజయము పొందుకొనుటకు, లక్ష్యము అనే మిక్కిలి ముఖ్యమైన ఒకటి. లక్ష్యము లేకుండా మనము పరిగెత్తినట్లయితే విజయము పొందుకొనలేము. విజయమును పొందుకొనుటకు మన యొక్క ఉద్దేశము మిక్కిలి స్పష్టముగా ఉండవలెను. ఇదే విజయము వైపు మనలను నడిపించును. తన యొక్క లక్ష్యమును మిక్కిలి చక్కగా తెలుసుకొని విజయము పొందుకొనిన సాధకుని యొక్క జీవిత ప్రయాణము మీకు ముందుగా...**

61964వ సంవత్సరము జున్ నెల 27వ తేదీ కేరళ రాష్ట్రములో జన్మించిన వారే పి.టి.ఉష. చిన్న వయస్సులోనే క్రీడలో మిక్కిలి అసక్తి ఈమెకి ఉండినది. ఆటంకములు అథ్లెటిక్ క్రీడలో మిక్కిలి క్రీడలో ఈమెకి ఉండినది. అథ్లెటిక్ క్రీడలో ఈమె యొక్క ప్రతిభ బాగా ప్రసిద్ధి గాంచినది. 13వ వయస్సులో తన యొక్క సామర్థ్యమును అందరు తెలుసుకొనుటకు బయలుపరచినది. జాతీయ స్థాయిలో క్రీడలో 100 మీటర్ల పరుగులో కలుసుకొని జాతీయ రికార్డు నెలకొల్పింది. దీనిని తరువాత తన యొక్క సామర్థ్యమును అభివృద్ధి చేసుకొని అనేక పోటీలలో కలుసుకొని చాలా పథకములను తను కైవసము చేసుకొనెను. 20 సంవత్సరములుగా అథ్లెటిక్ పోటీలలో కలుసుకొని, పలు సాధనలను సాధించింది. దీనిని గౌరవించే విధముగా ఇండియా ప్రభుత్వము పద్మశ్రీ మరియు అర్జున బిరుదులను ఈమెకి అందించినది. 1984, 1985, 1986, 1987 మరియు 1989వ సంవత్సరములకైన ఆదర్శ మహిళా





అథ్లెటిక్ వీరురాలైన ఆసియా బిరుదును పొందుకొనెను. నేడు ఇండియా ఒలింపిక్ సంఘములో నాయకురాలిగా ఉండి పలు అథ్లెటిక్ వీరులకు మార్గదర్శకముగా జీవించుచున్నారు.

**దీనిని చదివే యవ్వనస్థులారా, మన యొక్క జీవితములో లక్ష్యము చాలా అవసరము. దానిని సరిగా మీరు ఎంపికచేసుకొని అందులో మీ యొక్క శ్రద్ధ మొత్తము వహించినట్లయితే, ఖచ్చితముగా విజయమును పొందుకొనెదరు. ఇంకా, ప్రయత్నించండి. రేపు మీరు కూడ అనేకులకు మార్గదర్శకముగా ఉండవచ్చును.**



# ఉద్రేకమును రేపకు;; ప్రాణమును కోల్పోకు...

నేను ఎనిమిదవ తరగతి చదువుచున్నాను నాతో చదివే స్నేహితుడు ద్వారా LGBTQ గురించి తెలుసుకున్నాను. దాని తరువాత చాలా మంది క్రొత్త స్నేహితులు పరిచయమయి, వారు అందరు నాతో సహజముగా మెలిగేవారు. ఒక్కరు మాత్రము నా వద్ద ఎక్కువ ప్రేమను చూపించారు. ఆయన యొక్క ప్రేమకరమైన మాటలు, కరుణ నన్ను ఎక్కువగా ఆకర్షించింది. ప్రస్తుతం ఆయనతో తప్పుడు సంబంధముతో ఉన్నాను. ఎల్లప్పుడు ఆ స్నేహితునితో మాట్లాడుట ఆయనను చూడాలి అన్న కోరిక ఉంటున్నది. ఇది తప్పు అని తెలిసి కూడ, నా ద్వారా బయటికి రాలేక పోయాను. నా చదువులోను శ్రద్ధచూపలేకపోవుచున్నాను. నేను ఏమి చేసేది? – అభిషేక్.

ప్రియమైన తమ్ముడు అభిషేక్, మీ యొక్క ఉత్తరము కొంచెం దిగ్భ్రాంతికరముగా ఉన్నది. నేటి యవ్వన సమాజము విదేశి ఆచారాలు అనే పేరులో పలు తప్పుడు అలవాట్లలోను, ఆపదకరమైన బాటలోను వెళ్లుచుండుట విషాదమును కలిగించుచున్నది. అభిషేక్, మీరు పాల్గొనుచుండుట ఒక తప్పుడైన సంబంధములో కాదు, మిక్కిలి ఆపదకరమైన అపరిశుభ్రమైన సంబంధములో కూడ.

అభిషేక్, ఇది సహజకరమైన సంబంధమో, స్నేహమో కాదు. సమాజముచేత అంగీకరించబడనిదికూడ, త్రోసిపుచ్చతగినది, ప్రత్యేకముగా లేఖనమునకు వ్యతిరేకమైనది. ఇటువంటి పాపములో పాలుపంచుకొనుట పాపము అని ఇండియా చట్టములో ఉండేది; కాని మనుష్యుడు నవీన, సాంప్రదాయము అని చెప్పుకొని సహజమైన జీవితమునకు వ్యతిరేకముగా, జీవించుటకు ప్రయత్నించుచున్నాడు. పద్ధతి, నిజము, విదేయత. కట్టుబాటు అనేదంతా కొండెక్కిపోయినది అని బాగా అర్థమగుచున్నది.

లేఖనములో ఒక వాక్యము ఉన్నది; “కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ. చేదు తీపి అనియు తీపి చేదనియు ఎంచుకొనువారికి శ్రమ !” (యెషయా 5:20). నేడు ప్రపంచము తప్పుడైన ఒక విషయమును, కీడైన ఒక బంధమును, మంచిది అని చెప్పుచున్నది. ఆపదకరమైన ఒక అలవాటును ‘అంగీకరించుచున్నాము’ అని స్వరమునిచ్చుచున్నది. దేవుడు అన్ని పాపములను క్షమించుచున్నాడు. కాని సొదొమ గొమొఱ్ఱా పాపమును దేవుడు పూర్తిగా అసహ్యించుకొనుచున్నాడు. ఈ పాపముచేతనే ఆ పట్టణమే నశించిపోయినది. దేవుడు సృజించిన అందమైన బంధములను, పద్ధతులను, కట్టుబాట్లను సాతాను చెరిపివేసి, అందుకు బదులుగా, తప్పుడైన బంధములను, అసహ్యకరమైనవాటిని, తీసుకొనివచ్చి, మనుష్యకులపు బంధములను మార్చి, పాపపు చర్యలను చేయుటకు ప్రేరేపించుచున్నాడు.

ఈ LGBTQకు వెనుక సాతాను వానియొక్క కూటము, పలు కార్పొరేట్లు ఉంటు పనిచేయుచున్నది. కాబట్టి మనము మెలకువతో ఉండినయెడల మాత్రమే, ఇటువంటి పాపపు అలవాట్లకు మనలను తొలగించుకొని, పరిశుద్ధముగా మనలను కాపాడుకొనుటకు అవుతుంది.

LGBTQ

## అభిషేక్, ఒక వేళ ఈ పాపమును కొనసాగించినట్లయితే ఏమి ఆపద సంభవించును:

- ప్రస్తుతమున్న తప్పుడు తలంపుచేత ఇంకా పలు తప్పుడైన విషయములతో కొనసాగించి పాలుపంచుకొనుటకు మీరు బలవంతము చేయబడెదరు.
- శారీరక సంబంధమైన పలు రోగములు అంటు వ్యాధులు కలుగును.
- ఈ విషయము మీ కన్నవారికి తెలిసినట్లయితే మిక్కిలి అవమానకరముగాను వేదనకరముగాను మారును. ఇందుచేత మిక్కిలి గంధరగోళము, సమస్యలును మీ యొక్క కుటుంబములో కలుగును.
- మీ యొక్క చదువు ఖచ్చితంగా ప్రభావితమవుతుంది, పాఠశాల నుంచి మీరు వెలివేయబడి, మీ యొక్క భవిష్యత్తు అంధకారముగా మారును.
- ఏ యొక్క స్నేహము నిజము, మధురము, సుఖము అని ఆలోచించారో, ఆ వ్యక్తి తనయొక్క అవసరతకొరకు మాత్రము మిమ్మల్ని ఉపయోగించుకొని, ఖచ్చితంగా ఇంకొకరితో వెళ్లిపోవుటకు అవకాసము కలదు.
- ఇందుచేత మానసిక శ్రమ మానసిక వేదన కలిగి మీరు విరిగిపోయి, 'అన్ని బంధములు వదిలివేశారే' అని తలంచి తప్పుడైన నిర్ణయమువైపునకు వెళ్లవచ్చును.

## ఒకవేళ ఈ బంధమునుంచి బయటికి వచ్చినట్లయితే

- కొంచెము కఠిణముగా ఉండినను, పద్ధతైన జీవితము జీవిస్తున్నాము అనే మనశ్శాంతి ఉండును.
- తప్పు చేయుచున్నాము అనే తప్పుడు మనస్సాక్షి ఉండదు.
- ఎప్పుడు తగులుకుంటాము, మనలను సమాజము కేవలముగా మాట్లాడునే అనే బయము ఉండదు.
- మీ యొక్క చదువులో శ్రద్ధ చూపించుటకు అవుతుంది.
- మీ కన్నవారి యొక్క ప్రేమ ఆదరణ నిజమైన బంధములో సంతోషము లభించును.

## ఈ తప్పుడైన బంధకమునుంచి బయటికి వచ్చుటకు కొన్ని మార్గములు:



- మొదటగా మిమ్మల్ని ఇటువంటి ఒక తప్పుడైన కూటమునకు పరిచయము చేసిన స్నేహితుని యొక్క స్నేహమును తెంపివేయండి.
- మిమ్మల్ని తప్పుడైన బంధములో నడిపించిన ఆ వ్యక్తిని కలుసుకొనుటను నిషేధించవలెను.
- అతనితో ఎటువంటి మార్గములో (FB, INSTA, WHATSAPP) సంబంధము కలిగియున్నారో, వాటిని వెంటనే తెంపివేయవలెను.
- ఆ వ్యక్తితో మాట్లాడే తలంపు వచ్చునప్పుడు PRODUCTIVE అయిన విషయములను చేసి, మిమ్మల్ని బిజీగా ఉంచుకొనండి.
- ఏకాంతములో అతనిని గురించిన తలంపులు ఎక్కువగా వచ్చునప్పుడు, ఏకాంతమును తప్పించుటకు ప్రయత్నించండి.
- ఆట్లాడుట లేదా ఒక INSTRUMENT నేర్చుకొనుట అని ఏదో ఒక మార్గములో మిమ్మల్ని ENGAGED గా ఉంచుకొనండి.

వీటన్నిటికి పైగా, యేసయ్యా ఈ పాపమునుంచి నాకు విడుదలననుగ్రహించి అని ప్రార్థనను చేయ్యండి. కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు (యోహాను 8:36). అభిషేక్, యేసు మీకు విడుదలనిచ్చి, ఒక క్రొత్త జీవితమును జీవించుటకు సహాయము చేయును. ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను; ( 2 కొరింథీయులకు 5:17) అనే వాక్యముప్రకారముగా: ఒక క్రొత్త జీవితము, క్రొత్త

**మార్గములో జీవించుటకు అవుతుంది! ప్రయత్నించండి, ముందుకు సాగండి!!**





# మంచి భాగము!!

యేసు క్రీస్తు గలిలయనుంచి యెరూషలేముకు వచ్చేటప్పుడంతా యెరికో వచ్చి, బేతనియా మార్గముగుండా ఎపత్తా వచ్చి, ఒలీవ కొండకు దిగి, యెరూషలేము పట్టణమునకు వెళ్ళుట ఆయన యొక్క అలవాటు. అలా ఒకరోజు, బేతనియా గ్రామమునకు వచ్చినప్పుడే ఈ కుటుంబముతో ప్రభువుకు సంబంధము ఏర్పడినది "యేసు మార్తను ఆమె సహోదరిని లాజరును ప్రేమించెను." అని యోహాను 11:5వ వాక్యములో చెప్పబడియున్నది. తల్లితండ్రి ఆ పిల్లలను యేసే పిల్లలవలె ప్రేమించారు. వారిలో మంచి ఐక్యత ఉండినది. యేసు యెరూషలేముకు వచ్చేటప్పుడంతా బేతనియాకు వచ్చి, ఈ కుటుంబస్థులతో మాట్లాడి మెలగి, లేదా ఆహారమును తిని బయలు వెళ్లే వాడు.

**ఎలా ఈ కుటుంబముతో యేసయ్యాకు ఇటువంటి ఒక గొప్ప ఐక్యత ఏర్పడినది? ఈ ఇంటివారికి, యేసయ్యాకు ఎలా సంబంధం ఏర్పడినది?**

"అంతట వారు ప్రయాణమై పోవుచుండగా, ఆయన యొక గ్రామములో ప్రవేశించెను. మార్త అను ఒక స్త్రీ ఆయనను తన యింట చేర్చుకొనెను." (లూకా 10:38) అని చెప్పబడుచున్నది.

యేసు ఎక్కడికి వెళ్ళినను ఆయనను చుట్టి విస్తార జన కూటము ఆయనకు వెనుక వెళ్ళారు అని లేఖనములో మనము మరల మరల చదువుచున్నాము. మార్తా ఆ కూటముతో కూటముగా యేసయ్యాను చూచుటకు వచ్చినది. వెంటనే 'యేసు మన ఇంటికి వచ్చినట్లయితే ఎలా ఉంటుంది' అని మార్తాలో కోరిక కలుగుచున్నది.

మార్తాలో 'యేసయ్యాను మన ఇంటికి ఆహ్వానించవలెను; కాని ఆయన చుట్టూ ఎల్లప్పుడు శిష్యులు, ప్రజలు అని ఒక కూటము ఉంటున్నప్పుడు, 'మా ఇంటికి రండి అని పిలిచినట్లయితే వస్తారా?' అని హృదయములో ఒక పోరాటము. ఈ పోరాటమునకు మధ్యలో, 'యేసు ఇంటికి వచ్చినట్లయితే ఎంత భాగ్యము' అని, ధైర్యమును తెచ్చుకొని, యేసయ్యాకు ముందు వెళ్లి నిలబడి స్తోత్రముచేసి, 'మా ఇంటికి మీరు రావలెను' అని ఆహ్వానించియుండవచ్చును. ప్రేమకొరకు ఆమె హృదయము పరితపించింది. 'మాకు తండ్రి లేదు, తల్లి లేదు, మీరు నా ఇంటికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించవలెను' అని పిలిచియుండవచ్చును. యేసు ఆ కోరికను చూశారు, వెంటనే ఆయన దానిని త్రోసిపుచ్చకుండా, 'నేను



వచ్చుచున్నాను కుమార్తె' అని చెప్పి, యేసయ్య 12 మంది శిష్యులు ఆ ఇంటిలోనికి వెళ్లారు. 'ఆకాశమును భూమిని సృజించిన ప్రభువు, పెద్ద ప్రవక్త, నా రక్షకుడు, నా ఇంటికి వచ్చేశారు' అని సంతోషములో యేసయ్యను కూర్చోనబెట్టి, మార్తా 'యేసయ్యకు ఏమి ఇష్టమో, అని రకరకాలుగా వండుటకు వంటగదికి వెళ్లిపోయింది.

మార్తా మరియా అని సహోదరి ఉన్నారు. యేసయ్యను చూచిన వెంటనే మరియా యేసయ్య పాదమువెంట వచ్చి కూర్చొని, 'ప్రభువా దేవునియొక్క రాజ్యమును గురించి చెప్పండి, పరలోక రాజ్యమును గురించి చెప్పండి, నాతో మాట్లాడండి' అని యేసయ్య వద్ద అడుగుచున్నది. యేసయ్య కూడ ఆమెవద్ద సంతోషముగా మాట్లాడుచున్నారు. మరియా యేసయ్య వద్ద మాట్లాడుచుండుట విన్నవెంటనే మార్తా వంటగదినుంచి వచ్చి, కోపముగా 'నేను వంట గదిలో కష్టపడుచున్నాను; మరియా నాకు సహాయము చేయకుండా మీతో మాట్లాడుచున్నది, మీరు ఆమెవద్ద చెప్పవచ్చునే' అని, యేసయ్యను పిలిచి ఇంట్లో కూర్చొనబెట్టి, యేసయ్యను నిందించుచున్నది. యేసు మార్తను చూచి; మార్తా, మార్తా! నీవు అనవసరమైన అనేక విషయములను గురించి చింతించుచున్నావు, మరియా చూడు, నా పాదములవద్ద కూర్చొని నేను చెప్పుచున్నదానిని వినుచున్నది, అవసరమైనది ఒక్కటే, ఇదే మంచి భాగము అని యేసు చెప్పారు.

ఒక వేళ మార్తా వలె మనము కూడ ఎలాగైన యేసయ్యను మహిమపరచవలెను అనే ఉద్దేశముతో సువార్తను ప్రకటించవచ్చును, చిన్నారుల పరిచర్య, యవ్వనస్థుల పరిచర్య, కరపత్రముల పరిచర్య, గ్రామ పరిచర్య వంటి పలు పరిచర్యలు చేయవచ్చును. ఇవన్నీ ముఖ్యమే. కాని వీటన్నిటిలో గొప్పది మనము ఆయన పాదములవద్ద వేచియుండుట. మార్తాను చూడండి ఆమే యేసయ్యవద్ద 'ఆయనకు తినుటకు ఏమి కావాలి, ఏమి ఇష్టము, ఇప్పుడు తినే స్థితిలో ఉన్నారా' అని ఏది విచారించకుండా ఆయనను సంతోషింపజేయుటకు ఆమెకు ఆమెనే ఏదో ఒకదానిని అత్యవసరముగా చేయుచుండినది. మనము కూడ పలు సందర్భములలో దేవునియొక్క పాదముల వద్ద కూర్చొని ఆయన వద్ద ఏది విశ్వసించకుండా మనకు మనమే పలు పరిచర్యలను మిక్కిలి ప్రయాసముతో చేయుచున్నాము. కాని దేవుడు అందులో ఇష్టపడుచున్నారా అన్నదానిని పలు సందర్భములలో తెలుసుకొనక పోవుచున్నాము. మనము ప్రభువు యొక్క పాదాల వద్ద ప్రార్థించకుండా లేఖనము చదువకుండా పరిశుద్ధాత్మని మార్గదర్శకము లేకుండా ఒక విషయమును చేయునప్పుడు అందులో గందరగోళము, మండుపాటు, సమాధానము లేమితనము, సొమ్మసిల్లుట, ఏమార్పు వంటివి కలుగును. మన ద్వారా దానిని సామర్థ్యము కొలది చేయుటకు కుదరదు. చివరిలో మార్తావలె మనము దేవుడినే నిందించే స్థాయికి త్రోసివేయబడెదము.

**ప్రియమైన యవ్వనస్థులారా! ప్రభువు మనవద్ద ఎదురుచూసేదంతా మరియావలె, మనము ఆయన పాదములవద్ద కూర్చొని ఆయనను తెలుసుకొనే జ్ఞానములో ఎదుగుటయే, ఆయనతో గల సంబంధములో రోజురోజుకు ఎదుగవలెను అన్నదే. అలా ఆయనతో గల సంబంధములో మనము ఎదుగునప్పుడు, ఆయన యొక్క శబ్దమును మిక్కిలి స్పష్టముగా వినగలము. ఆయన హృదయపు భారములను తెలుసుకొనుటకు అవుతుంది. ఆయన పాదములవద్ద కూర్చొని ఆయన శబ్దమును విని, శబ్దమును ఎరిగి ఆయన కోరుకొను విధముగా చేసే పరిచర్యలోనే ప్రభువు ఇష్టపడుచున్నారు. కాబట్టి మరియావలె ప్రభువు యొక్క పాదముల వద్ద కూర్చొనుటను సమస్తములో గొప్పదిగా ఎంచి, ఆయన కోరిక చొప్పున విషయములను చేయునప్పుడు ప్రభువు అందుకు తగిన బలమును, జ్ఞానమును, కృపను, అభిషేకమును అనుగ్రహించి మానసిక నింపుదలతో బలము పొందజేయుటకు సహాయము చేయును. మంచి భాగమును తెలుసుకొనుటకు సిద్ధమా???**

# భావాలు
# అపరాధ మనస్సాక్షి





ధృఢముకలిగిన యవ్వనస్థులకు నా యొక్క ప్రియమైన శుభాకాంక్షలు! ప్రతి నెల ఈ 'భావాలు' శీర్షిక ద్వారా మిమ్మల్ని కలుసుకొనుటలో ఎక్కువ సంతోషము. గడచిన నెల చింతను గురించి తెలుసుకున్నారు. చింతతో ఉండిన అనేకులను ప్రభువు విడిపించియుండును అని నమ్ముచున్నాను. ఈ నెల ఇంకొక భావమైన 'తప్పుడు భావము'ను గురించి తెలుసుకుందాము రండి.

మీ యొక్క జీవితముయొక్క ఏదైన వ్యతిరేక కార్యము నడిఛినట్లయితే, వెంటనే మీరు "నేను ఆ రోజు ప్రభువుకు ఇష్టములేని విషయములను, పాపములను చేసిన ఫలితమే, నేడు అనుభవించుచున్నాను" అని తలంచుచున్నారా? ప్రభువైన యేసు క్రీస్తు ఈ భాగము ద్వారా నిశ్చయముగా మీతో కలిసి మీకు ఒక మానసిక తెలివిని అనుగ్రహించి సమాధానమును అనుగ్రహించును. ఇంకా అపరాధ భావననుంచి విడుదలననుగ్రహించును.

## అపరాధ బావనకొరకైన ముఖ్యమైన కారణములు:


- మనము ప్రభువుకు వ్యతిరేకముగా పాపము చేసినది.
- మనయొక్క స్వంత చరిత్రకు వ్యతిరేకముగా పాపము చేసినది. (మత్తు మందులు, సూదులు, మధ్యపానము మరియు తప్పుడు సంబంధాలు వంటివి)
- తల్లి దండ్రులకు లేదా ఏదైన బంధములకు నమ్మకద్రోహము చేసినది.
- ఉద్యోగ స్థలములో కొందరిని ఏమార్చి పదోన్నతి పొందుకొనినది.




ఇటువంటి చాలా విషయములను చూపించి సాతానైనవాడు మనలో తప్పుడు మనస్సాక్షిని తీసుకొని వచ్చును. ఆ సమయములో మనము స్పష్టమైన ఉద్దేశముగలవారై యుండవలెను.

## పరిశుద్ధ గ్రంథములో అపరాధ మనస్సాక్షిని

లేఖనములో యూదా ఇస్కరియోతు అనే శిష్యుడు, యేసయ్యను 30 వెండినాణెములకు అప్పగించి ద్రోహము చేసినందువలన, వాడు ఆ చర్యకొరకు పశ్చాత్తాపము పొందినందువలన, ఆత్మహత్య చేసుకొని తన ప్రాణమును పోగొట్టుకొనెను (మత్తయి 27:5).



కాని ఇదే పరిస్థితిలో యేసయ్య యొక్క, ముఖ్యమైన శిష్యులలో ఒకరైన పేతురు కూడ యేసయ్యను తృణీకరించిన సంఘటనను మీరు ఎరిగియుండెదరు. అవును! తన యజమానికి పేతురు పెద్ద ద్రోహము చేసినందువలన కూడ అందుకొరకు పశ్చాత్తాపపడినది కాకుండా క్షమాపణను పొందుకొని తన జీవితములో విడుదలను రుచిచూసెను (లూకా 22:62).



## ఆత్మీయులయొక్క ఆదరణను వెదకండి:

తమయొక్క మార్గదర్శకముచొప్పున మరియు ప్రార్థన ద్వారా ప్రేరేపణ కలిగించే నమ్మకమైన క్రీస్తుయొక్క ప్రేమను బోధకుడు లేద సలహాదారులతో మీ యొక్క మనస్సుయొక్క కార్యములను పంచుకొనండి.

## స్వతంత్రముగా నడుచుకొనవలెను:

క్షమించబడిన తరువాత క్రీస్తు అందించిన స్వతంత్రమును స్వతంత్రించుకొనండి. విశ్వాసము ద్వారా మీరు నీతిమంతులుకాబడెదరు అన్నదానిని తెలుసుకొని, దేవునికి లోబడి జీవించండి ( రోమా 5:1).


అపరాధభాగములో ఉండిన పేతురు విడుదలను పొందుకొనుటకు మిక్కిలి ముఖ్యకారణముగా ఉండినది యేసు ఆయనకు బహుమతిగా ఇచ్చిన "క్షమాపణ". అదే విధముగా, మీరు ఎవరికైన ద్రోహము చేసినందువలన అపరాధ భావనతో ఉండినట్లయితే ఆ వ్యక్తితో వెంటనే క్షమాపణ చెప్పుటకు ప్రయత్నించండి. క్షమాపణ అడుగుటకు వీలులేని పరిస్థితిలో క్షమించుటలో శక్తిమంతుడైన యేసు క్రీస్తు వద్ద మొదటగా క్షమాపణను పొందుకొని అపరాధభావననుండి విడుదలను పొందుకొనుటకు ప్రయత్నించండి.

## అపరాధ భావనను అధిగమించుటకు కొన్ని సులభకరమైన మార్గములు:

**మారుమనస్సు పొందుట:** మీ యొక్క పాపములను దేవుని వద్ద నిజాయితిగా ఒప్పుకొని క్షమాపణ అడగండి. (1 యోహాను 1:9).

**దేవుని క్షమాపణను పొందుకొనండి:** క్రీస్తు ద్వారా దేవుడు అనుగ్రహించే క్షమాపణ యొక్క వాగ్దానమును నమ్మండి. తూర్పుకు పడమరకు ఎంత దూరమో, అంత దూరము ఆయన మన తప్పులను మనకు దూరముగా తరుమును అన్నవిషయమును నమ్మండి. (కీర్తన 103:12).

**మీ యొక్క మనస్సుకు నూతనపరచుకొనండి:** కుర్రతప్పుడు భావములను లేఖనములు చెప్పే నిజముచేత మార్చుకొనండి. ప్రియమైనవారలారా, కృప మరియు క్షమాపణ గుర్తుచేసే లేఖన వాక్యములను ధ్యానించండి.



"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును." (1 యోహాను 1:9).

దీనిని చదువుచున్నటువంటి ప్రియమైన యవ్వనస్థులారా! అపరాధ భావములో చింతించుట వలన ప్రయోజనము లేదు. బదులుగా ఇందుకొరకైన ఒకటే మార్గమైన క్షమాపణను అనుభవించేవారిగా మరినట్లయితే మీ యొక్క జీవితము నూతనముగా మార్చబడుతుంది.



# దేవుని ఎంపిక!

ఈ లోకము జ్ఞానముకలవారిని, చదువుకున్నవారిని, బలముగలవారిని, సామర్థ్యముగలవారిని, అందముగలవారిని ఎన్నుకొని, పదవులను బాధ్యతలను ఇచ్చుచున్నది. కాని దేవుని యొక్క ఎంపిక ఎల్లప్పుడు వ్యత్యాసముగాను, మనము అర్థముచేసుకొనుటకు సాధ్యముకానిదిగాను ఉన్నది. ఎలాగనగా, "జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెర్రివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు. బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు." (1 కొరింథీ. 1:27). దేవుని ద్వారా ఎన్నుకొనబడిన మనుష్యుడు ఎటువంటి పరిస్థితిలో ఉండినను సరే, వానిని కలుసుకొని తనకు తగిన పాత్రగా మార్చి వారి ద్వార శక్తివంతమైన పెద్ద కార్యములను చేయుటకు దేవుని ద్వారా అవుతుంది.

ఇశ్రాయేలు ప్రజలయొక్క జీవితములో వారిని నడిపించిన నాయకులు ఎలాగుండినారో అదే విధముగా ఉండినది. ఒత్నియేలు, దెబొరాల్, గిద్యోను వీరికి తరువాత ప్రజలను నడిపించుటకు, న్యాయము విచారించుటకు, సరైన వ్యక్తులు లేనందువలన ప్రజలు మర్గము తప్పిపోయి ఎవరికి వారు తమ ఇష్టము చొప్పున జీవించుట, వెనుకబాటు తనములోనికి త్రోసివేయబడ్డారు. "ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను." (న్యాయాధిపతులు. 21:25). ఏలీ వయస్సు పైబడినవారిగా తన పిల్లలను నడిపించుటకు తప్పిపోయినందువలన ప్రజలను నడిపించవలసిన ఆయన యొక్క పిల్లలు కూడ ప్రభువును ఎరుగలేదు.



దేవునికి వ్యతిరేకముగా వారియొక్క పాపము ప్రభువుయొక్క సన్నిధిలో మిక్కిలి పెద్దదిగా ఉండినది. ఇశ్రాయేలు యొక్క ఏ ఒక్క ప్రవక్త అంత వరకు ఉండలేదు. మార్గము తప్పిపోయిన ప్రజలను గురించిన వేదనతో ఉండిన ప్రభువు వద్ద హన్నా, "సైన్యములకధిపతివగు యెహోవా, నీ సేవకురాలనైన నాకు కలిగియున్న శ్రమను చూచి, నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసుకొని, నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయచేసినయెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకు దినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుబడి చేసికొనెను. (1 సమూయేలు 1:11). దేవుడు ఆమె యొక్క మ్రొక్కుబడిని అంగీకరించి సమూయేలును అనుగ్రహించినది కాకుండ, ఆయననే ఇశ్రాయేలు

ప్రజలయొక్క జీవితములో వారిని నడిపించిన నాయకులు ఎలాగుండినారో అదే విధముగా ఉండినది. ఒత్నీయేలు, దెబొరాల్, గిద్యోను వీరికి తరువాత ప్రజలను నడిపించుటకు, న్యాయము విచారించుటకు, సరైన వ్యక్తులు లేనందువలన ప్రజలు మర్గము తప్పిపోయి ఎవరికి వారు తమ ఇష్టము చొప్పున జీవించుట, వెనుకబాటు తనములోనికి త్రోసివేయబడ్డారు. "ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను." (న్యాయాధిపతులు. 21:25). ఏలీ వయస్సు పైబడినవారిగా తన పిల్లలను నడిపించుటకు తప్పిపోయినందువలన ప్రజలను



నడిపించవలసిన ఆయన యొక్క పిల్లలు కూడ ప్రభువును ఎరుగలేదు. దేవునికి వ్యతిరేకముగా వారియొక్క పాపము ప్రభువుయొక్క సన్నిధిలో మిక్కిలి పెద్దదిగా ఉండినది. ఇశ్రాయేలు యొక్క ఏ ఒక్క ప్రవక్త అంత వరకు ఉండలేదు. మార్గము తప్పిపోయిన ప్రజలను గురించిన వేదనతో ఉండిన ప్రభువు వద్ద హన్నా, "సైన్యములకధిపతివగు యెహోవా, నీ సేవకురాలనైన నాకు కలిగియున్న శ్రమను చూచి, నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసుకొని, నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయచేసినయెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకు దినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుబడి చేసికొనెను. (1 సమూయేలు 1:11). దేవుడు ఆమె యొక్క మ్రొక్కుబడిని అంగీకరించి సమూయేలును అనుగ్రహించినది కాకుండ, ఆయననే ఇశ్రాయేలు ప్రజలకు న్యాయాధిపతిగాను, ప్రవక్తగాను ఎన్నుకొనెను.

ఆ రోజులలో, సమూయేలు జీవించిన రోజులలో, సమాజములో స్త్రీలు, చిన్న పిల్లలు విలువలేనివారిగా అందరి చేతను తృణీకరించబడి, విలువలేనివారిగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలోనే ప్రభువు సమూయేలును ఎన్నుకొని ఏలీ వద్ద, "తరువాత నమ్మకమైన ఒక యాజకుని నేను నియమింతును; అతడు నా యోచననుబట్టి నా కనుకూలముగా యాజకత్వము జరిగించును, అతనికి నేను నమ్మకమైన సంతానము పుట్టింతును, అతడు నా అభిషిక్తుని సన్నిధిని ఎప్పటికి యాజకత్వము జరిగించును" (1 సమూయేలు 2:35) అనెను. ఇండియా యొక్క ఉజ్జీవములో ప్రభువు మిమ్మల్ని శక్తివంతముగా వినియోగించ బోవుచున్నందువలన, మీ యొక్క బలహీనతలను గురించి ఆలోచించకుండా సమూయేలు ఎలా దేవుని యొక్క హృదయము యొక్క భారమును తెలుసుకొని పనిచేశారో, అదే విధముగా మీరు కూడ, "నీ దాసుడు ఆలకించుచున్నాడు ఆజ్ఞయిమ్మనెను" (1 సమూయేలు. 3:10) అని దేవుని యొక్క శబ్దమును విని పనిచేయుటకు ప్రారంభించండి. ప్రభువు మీ ద్వారా అనేకుల యొక్క జీవితమును చక్కపరచును. "పిలువబడినవారు అనేకులు, తెలుసుకొనబడిన వారు కొందరు" (మత్తయి 20:16). దేవుని ప్రజలను నడిపించుటకు అనేకులు ఆహ్వానించబడియుండవచ్చును కాని ఎన్నుకొనబడిన వారే దేవుని కొరకు ప్రకాశించుచున్నారు.

నాకు ప్రియమైన యవ్వనస్థులారా, దేవుని యొక్క ఎంపిక ఎల్లప్పుడు మనలను ఆశ్చర్యపడజేయును. లోకము మిమ్మల్ని బలహీనమైనవాడు, భయముకలిగినవాడు, జ్ఞానములేనివాడు అని చెప్పినట్లయితే, మీరు దానికి స్థానమివ్వకండి. "జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములోనుండు వెర్రివారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు బలవంతులైనవారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైనవారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు." (1 కొరింథీ. 1:28). మీరు సామాన్యులు కారు లోకమును కదిలించుటకు దేవుని ద్వారా ఎంపిక చేయబడినవారు!



# ప్రార్థించే హస్తముతో

August 2024



## మత్తుకు అలవాటయ్యే చిన్నారులు

చిన్నారులు చిన్న వయస్సులోనే మత్తు అలవాటుకు బానిసగా మారుటను గురించి పిల్లలు సామాజిక కార్యకర్తలు చెప్పేటప్పుడు, "పెద్దమొత్తములోనే జరుగుచున్న వ్యాజ్యములలో చిన్నారుల కుటుంబములు ఖచ్చితముగా ఏదో ఒక విధముగా విడిపోయి యుండే లేదా వారి యొక్క తల్లిదండ్రులు సరైన మార్గములో ఉండరు. ఇటువంటి కుటుంబములలో ఉంటున్నటువంటి చిన్నారులు తాము ఎక్కువ ప్రభావమునకు లోనగుచున్నారు. కాబట్టి పెద్దవారు తమ యొక్క కుటుంబ సమస్యలను పిల్లలవద్ద చూపించకుండా పిల్లలను చక్కగా పర్యవేక్షించవలెను. 99% చిన్నారులు లేదా చిన్నపిల్లలు ప్రభావమునకు లోనగుటకు వారియొక్క కుటుంబములు ముఖ్యమైన కారణమగుచున్నది. కాబట్టి పెద్దవారు తమయొక్క పిల్లల విషయములో ఎక్కువ శ్రద్ధ చూపించుట మంచిది. ప్రస్తుతం చిన్న వయస్సులోనే, మత్తు ఎలా ఉంటుంది అన్నదానిని గురించి తెలుసుకొనుటకు ప్రారంభములో భీరు త్రాగుట, దానికి తరువాత ఆల్కహాలు తీసుకొనుట, దానికి తరువాత గంజా సేవించుట వంటివి చర్యలద్వారా పాలుపంచుకొని వచ్చుచున్న చిన్న పిల్లలు, ఈ మధ్యకాలములో నొప్పి నివారణ గులికలను సేవించి దానిని నీటిలో కలుపుకోని సూధుల ద్వారా కలుపుకొని తీసుకొనుచున్నారు.

### ప్రార్థన విన్నపములు

1. మత్తుకు బానిసయ్యే చిన్నపిల్లలు తప్పుడు బంధములలో చిక్కుకొని యవ్వనప్రాయములోనే జీవితమును పోగొట్టుకొనే మోసకరమైన పరిస్థితి మారుటకు ప్రార్థించండి.
2. చిన్న వయస్సులోనే మత్తు మాత్రకు బానిసగా మారి చిన్నపిల్లలను దేవుడు ముట్టి వాటినుంచి కాపాడుటకు ప్రార్థించండి.
3. కుటుంబ సమస్య, కన్నవారి యొక్క క్రమశిక్షణ లేకపోవుట వంటి కారణములచేత బాధించబడే చిన్నపిల్లలు వాటినుంచి బయటికి వచ్చుటకు ప్రార్థించండి.
4. కుటుంబ పరిస్థితిని కారణము చూపించి మత్తుకు బానిసయైన చిన్న పిల్లలు మరియు చిన్నారులను దేవుడు విడిపించుటకు ప్రార్థించండి.

## క్యాబినెట్ మంత్రులు

దేశముయొక్క 18వ ఎన్నికలలో జాతీయ ప్రజా కూటమి 293 స్థలములలో విజయమును పొందుకొని వరుసగా మూడవసారి ప్రభుత్వాన్ని స్థాపించియున్నది. శ్రీ నరేంద్రమోడి గారు ప్రథమ మంత్రిగా మరలా పదవిని పొందియున్నారు. ఆయనతో 30 క్యాబినెట్ మంత్రులు, 5 ప్రత్యేక బాధ్యతతో కలిగిన సహ మంత్రులు, 36 సహ మంత్రులు అని 72 మంది కేంద్ర మంత్రులు పదవిని పొందియున్నారు.



### ప్రార్థన విన్నపములు

1. ఇండియా దేశములో 3వ సారిగా పదవిని అలంకరించిన శ్రీ, నరేంద్ర మోడి గారికి దేవుడు మంచి జ్ఞానమును భధ్రతను కలిగించుటకు ప్రార్థించండి.
2. పదవిని పొందియున్న క్యాబినెట్ మంత్రులు 71మంది మీద దేవుని పాలన కలుగునట్లు, సరైన నిర్ణయములు తీసుకొనుటకు మంచి జ్ఞానమును దేవుడు ఇచ్చుటకు ప్రార్థించండి.
3. క్రొత్త ప్రభుత్వాన్ని స్థాపించియున్న జాతీయ ప్రజా కూటమి పార్టీ, ఇండియాను అభివృద్ధి బాటలో తీసుకొని వెళ్లుటకు మంచి పథకములు అమలు చేయుటకు ప్రార్థించండి.
4. ప్రతిపక్ష నాయకుడు శ్రీ, రాహుల్ గాంధీ మరియు ఇండియా కూటమి పార్టీ నాయకుల మీద దేవుని పాలన, భధ్రత కలుగునట్లు ప్రార్థించండి.

## వైద్యశాఖ

ఇండియాలో 70,000 ఆసుపత్రలు పనిచేయుచున్నది. ఇందులో 37,725 ప్రభుత్వ ఆసుపత్రలు. అది కాకుండా 10.4 లక్షల ప్రైవేటు క్లినిక్ లు పనిచేయుచున్నది. 600కు ఎక్కువైన వైద్య కళాశాలలు ఉన్నవి. 3000 మందులు తయారుచేసే సంస్థలు పనిచేయుచున్నది. ఇండియాలో 3లో 2 వైద్యులు సరైన ధృవీణకరణ పత్రము లేకుండా పనిచేయుచున్నారు. ప్రతి సంవత్సరము 20 లక్షల విదేశీయులు వైద్య చికిత్స కొరకు ఇండియా వచ్చుచున్నారు.



### ప్రార్థన విన్నపములు

1. ఇండియాలో గల అన్ని ఆసుపత్రలు, వైద్యమును సేవా ధృక్పథముతో చేయుటకు ప్రార్థించండి.
2. ఇండియా దేశములో గల 3000 మందులు తయారు చేసే సంస్థలు నాణ్యమైన మరియు దుష్ప్రభావములు కలిగించని మందులను తయారుచేయుటకు ప్రార్థించండి.
3. వైద్యశాఖలో వైద్యులు మరియు సహాయకులు పరికరములు లేకుండా, ఖాళీలు భర్తీచేయుటకును, చికిత్స ఆటంకములేకుండా జరుగుటకు ప్రార్థించండి.
4. సరైన ధృవీకరణ పత్రము తీసుకొనకుండా వైద్యశాఖలో ఉండే నకిలీ వైద్యులను కనిపెట్టి, వెలివేయుటకు ప్రార్థించండి.

## మధుమేహ వ్యాధిచేత ప్రభావితమైనవారు

ఇండియాలో సుమారు 7.7 కోట్ల మంది మధుమేహ వ్యాధిచేత ప్రభావితమయ్యి యున్నారు. చక్కెర వ్యాధిచేత ఎక్కువగా ప్రభావితమైన దేశములలో ఇండియా 2వ స్థానములో ఉన్నది. మధుమేహ వ్యాధికొరకు సరాసరిగా 10,000 వరకు ఖర్చు చేయుచున్నారు. 2% మంది మధుమేహ వ్యాధి చేత మరణించుచున్నారు. ప్రపంచస్థాయిలో మధుమేహ వ్యాధి ఎక్కువగా ప్రభావితమైన దేశములలో ఇండియా 2వ స్థానములో ఉన్నది.



### ప్రార్థన విన్నపములు

1. మధుమేహ వ్యాధిచేత ప్రభావితంచెందిన 7.7 కోట్లమంది స్వస్థతపొందుకొనునట్లు ప్రార్థించండి.
2. మధుమేహ వ్యాధిచేత ప్రభావితం చెందిన చిన్నారులు స్వస్థత పొందుకొనుటకును, ఇందువలన ఎటువంటి దుష్ప్రభావములు కలుగకుండ ఆటంకపరచబడునట్లు ప్రార్థించండి.
3. మధుమేహ వ్యాధిచేత ఇక మీదట మరణములు సంభవించకుండా ఆటంకపరచబడునట్లు ప్రార్థించండి.
4. మధుమేహ వ్యాధిచేత దుష్ప్రభావములు కలిగి బాధించబడుచున్న ప్రజలకు ప్రభువు స్వస్థతననుగ్రహించుటకు. ఈ రోగము పూర్తిగా మన దేశమునుండి వెలివేయబడునట్లు ప్రార్థించండి.



# ఉజ్జీవమును ఉపద్రవమును విడదీయలేము!

“జనముమీదికి జనమును రాజ్యముమీదికి రాజ్యమును లేచును.” (మత్తయి 24:7).







మణిపూర్ రాష్ట్రములో మైదీ మరియు కుక్కీ సమాజ ప్రజలకు మధ్యలో గడచిన 2023 సంవత్సరము మే నెల 3వ తేది తలెత్తిన అల్లరి నేటికి కుడా కొనసాగుచున్నది. మణిపూర్ ప్రజలు ఎన్నికలో 51 శాతముగా ఉండేవారు మైదీ వర్గ ప్రజలు. రాజధాని ఇంపాల్ సమవెలి ప్రాంతములలో నివసించే మైదీ ప్రజలయొక్క పెద్దమొత్తములో హిందువులుగాను, తక్కువమొత్తములో క్రైస్తవులు గాను, ఇస్లామీయులుగాను ఉన్నారు. అదే సమయములో కొండ ప్రాంతములలో నివసించే కుక్కీ తెగవారు. వీరిలో పెద్దమొత్తములో క్రైస్తవులో. మైదీ ప్రజలు, తమకు తెగ అంతస్థు కావలెనని అడుగుచున్నారు. అందుకు కుక్కీ సామాజిక ప్రజలు తమకు కావలసినవి, స్థలములు, ఉద్యోగావకాశములు కోల్పోయే అవకాశము ఉన్నదని భయమును తెలియజేశారు.

ఈ పరిస్థితిలో మైదీ ప్రజలకు ఆదరణగా మణిపూర్ హై కోర్టు వెల్లడించిన తీర్పు 2023 ఏప్రిల్ లో దానిని అంతర్జాలములో బయలుపరచబడినప్పుడు, కుక్కీ తెగ ప్రజలు, తీవ్ర వ్యతిరేక తెలియజేసిన స్థితిలో, మే నెల మైదీ సామాజిక ప్రజలకు, కుక్కీ సామాజిక ప్రజలకు మధ్యలో గొడవలు జరిగి అల్లరిగా మారి నేటికి వరకు ఆ అల్లరి ముగియలేదు. ఆయుధమును పట్టుకొనిన బృందములు ఇంటిలోనికి చొరబడి ప్రజలను తరలింపజేసుకొని మార్చి మార్చి హింసించి హింసించి చంపారు. రక్త బంధువులను కోల్పోయిన పలువురు కుటుంబములలో నినాదములు నేటికి వినబడుచున్నవి.

మైదీ-కుక్కీ ఆయుధ బృందమువారి మధ్యలో అల్లర్లలో వేలకొలదిమంది గాయపడ్డారు. పలు వేలకొలది మంది స్వంత దేశములోనే పరాయివారివలె వెలివేయబడ్డారు. పలు కుటుంబ నాయకులు, యవ్వనస్థులు ప్రాణమునకు తెగించి వేరే స్థలములలో వేదనతో నేటికి కాలమును వెళ్లబుచ్చుచున్నారు.

మణిపూరులో సైన్యము, సహ సైన్యము మోహరించబడియున్నను అల్లరి తగ్గలేదు. ఈ అల్లరిలో ఇంతవరకు సుమారు 221 మంది చంపబడియున్నారు అని చెప్పబడుచున్నది.

వీటికి మధ్యలో మణిపూరు అల్లరి జరిగి మే 3వ తేదీతో ఒక సంవత్సరము ముగిసిన పరిస్థితిలో నేటికి అల్లర్లు జరుగుతూనే ఉన్నవి.

“జనమునకు వ్యతిరేకముగా జనము, రాజ్యమునకు వ్యతిరేకముగా రాజ్యము లేచును” అని 2000 సంవత్సరములకు ముందుగా



మనకు లేఖనములో వ్రాసియుంచియున్నారు. జనమునకు వ్యతిరేకముగా జనము, నేటికి లేచిందికాదు. కయీను ఆబేలు రోజులలోనుంచి ఉంటున్నది. "అప్పుడు ఎఱ్ఱనిదైన వేరొక గుఱ్ఱము బయలువెళ్లెను; మనుష్యులు ఒకని ఒకడు చంపుకొనునట్లు భూలోకములో సమాధానము లేకుండ చేయుటకు ఈ గుఱ్ఱముమీద కూర్చున్నవానికి అధికారమియ్యబడెను; మరియు అతనికి ఒక పెద్ద ఖడ్గమియ్యబడెను." అని ప్రకటన 6:4లో చెప్పబడినట్లుగా, మణిపూర్ రాష్ట్రము తన సమాధానమును కోల్పోయినది. ఎవరు ఎవరిని చంపుతారు, ఎక్కడనుంచి అల్లరి ప్రారంభమవును అని తెలియకుండా ప్రజలు భయపడుచున్నారు. 'భూలోకము బలాత్కారముతో నిండియుండెను' అని ఆదికాండము 6:11లో చెప్పబడినట్లు జనమునకు వ్యతిరేకముగా జనము లేచుచున్నది.

ఐగుప్తీయులు ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా లేచి వారిని హింసించారు. వారు ప్రాణమునకు చేదుగా మార్చి కఠిణముగా జరిగించారు. ఇశ్రాయేలులో జన్మించే మగ పిల్లలను చంపివేసారు. అప్పుడు ఇశ్రాయేలీయుల యొక్క కష్టము మరియు రోధన మరియు వారియొక్క వేదనలను గ్రహించి వారిని కాపాడుటకు, మోషే అనే ఒక మనుష్యుని పంపారు. మోషే ద్వారా ఒక ఉజ్జీవమును ఆ రోజులలో జరిగినది.

అదే విధముగా నేడు మణిపూరులో ప్రజలు హింసించబడి ఉపద్రవము పొంది హింసించబడి హత్య చేయబడుచున్నారు, మత్తయి. 24:12లో ఉన్నట్లు, అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును అనే వాక్యమునకు తగినవిధంగా ప్రేమ లేని ఒక పరిస్థితి ప్రజల మధ్యలో కనబడుచున్నది.

ప్రభువు ఆ రోజు ఏ విధముగా మోషే ద్వారా ఒక ఉజ్జీవమును ఏర్పాటుచేసారో అదే విధముగా నేడు మణిపూరులో ఉజ్జీవమును ఆజ్ఞాపించుటకు మోషేలు లేవవలెను. మనము మణిపూరులో ఉజ్జీవమును చూడబోవుచున్నాము. యవ్వనస్థుడా! నీవు మణిపూరుయొక్క ఉజ్జీవము కొరకు ప్రార్థిస్తావా?

యేసు విడిపించుచున్నాడు

JESUS REDEEMS MINISTRIES

ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

**చిత్తూరులో**
D.No. 2-1016, Ist Floor,
Kamlambal Street,
Readspet,
Konga Reddy Palli,
Chittoor, A.P., Pin-517001.
**Ph: 94877 34603.**

**హైదరాబాద్ లో**
No. 6-3-1090/C/4,
Rajbhavan Road,
Somajiguda,
Hyderabad - 500 082.
**Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020**

**తిరుపతి లో**
D.No- 19/8/112/5, 3rd Floor,
Celect mobile shop building,
Opposite to 'Unlimited' showroom,
Hathiramji Colony,
Tirupathi – 517501
**Ph: 94889 38305**

**సికింద్రాబాదులో**
2nd Floor, Kiran Arcade,
100, S. D. Road,
Opp: Minarva Complex,
Secunderabad - 500 003,
Telangana State.
**Ph: 9177835305**

**Timing: 9:00 A.M. to 7:00 P.M.**

దేశం కొరకు ప్రార్థన చేయండి,
అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.



మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు,
సహో. మోహన్ సి లాజరస్

# వీరము కలిగిన తిమోతి

భాగము-7



**Hi friends, యేసు క్రీస్తు నామములో మీకు నాయొక్క ప్రియమైన శుభములు! 'వీరము కలిగిన తిమోతి' అనే ఈ శీర్షికలో మిమ్మల్ని మరలా కలుసుకొనుటలో నాకు మిక్కిలి సంతోషము. ఈ శీర్షికలో మీకు మిక్కిలి ఆశీర్వాదకరముగా ఉంటున్నది అని విశ్వసించుచున్నది.**

**ఈ లోకములో అందరు ఏదైన ఒక విషయము చేసేటప్పుడు ఆ విషయములో తనకు Supportగా ఎవరైన ఉండాలని ఎదురుచూస్తాము?**

ఒక విద్యార్థికి బాగా Support చేసే ఒక ఉపాధ్యాయుడు ఉండినట్లయితే ఆ విద్యార్థి ద్వారా మంచి మార్కులు పొందుకొనగలడు ఉద్యోగము చేసే స్థలములో ఒక Team Leaderకు అతనితో Team Support చేసినట్లయితే ఇంకా effectiveగా work చేసి వారికి ఇవ్వబడిన Targetను ఎక్కువ తొందరగా ముగించుటకు అవుతుంది. కన్నవారికి బాగా Support చేసే పిల్లలుంటే వారికి బాగా పని చేయుటకు అవుతుంది. ఆ కుటుంబము ముందుకు వెళ్లుతుంది. ఏమి అకస్మాత్తుగా Supportఅని చెబుతున్నాను చూస్తున్నారా?

మనము చూస్తున్నటువంటి ఈ శీర్షిక కథానాయకుడు మంచి Supportiveఅయిన వ్యక్తే ఎవరికి, ఎందులో సహచరముగా ఉన్నారు అని చూద్దామా?

## రండి శీర్షికలోనికి వెళ్లుదాము.

పౌలు కొరింథు పట్టణములో ఉండినట్లుగా రోమీయులకు వ్రాసిన పత్రికలో తిమోతిని 'సహ పరిచారకుడు' అని పొందుపరచియున్నారు. పౌలు అపోస్తలుడు యెరూషలేముకు చివరి సారిగా వెళ్ళినట్లుగా తిమోతికూడ అతనితో వెళ్లారు.

పౌలు మొదటి సారిగా రోమాలో చెరవేయబడినప్పుడు తిమోతి కూడ ఆయనతో ఉన్నారు. ఫిలిప్పీయులు, కొలొస్సయులు, ఫిలేమోను వంటివారికి పౌలు అపోస్తలుడు పత్రికలను వ్రాసినప్పుడు తిమోతి పౌలు సహాయముగా ఆయనతో ఉన్నారు అన్నది

గుర్తించదగినది. ఇది మాత్రమేనా… పౌలు కలహకారులను కలుసుకొన్నప్పుడు తిమోతి అతనితో ఉండుటను పోయిన నెల శీర్షికలో చూసాము.



## తిమోతికి వ్రాయబడిన పత్రికలు:

తిమోతి ఎఫెసు సంఘములో పరిచారకులకు తర్ఫీదునిచ్చే పనిలో నిమగ్నమయ్యాయున్నారు. అప్పుడు పౌలు మాసిదోనియాలోనుంచి తనయొక్క పత్రికను వ్రాసారు. ఈ పత్రికలో పౌలు తిమోతిని 'విశ్వాసములో నిజమైన కుమారుడు' అని, 'కుమారుడైన తిమోతి' అని పిలిచి, ఆయన మీద గల తమయొక్క ప్రేమను ధృఢపరచి, ఆయనకు సంఘ నిర్వహణ పనిని మంచి సలహాలను ఇచ్చుచున్నాఋ. ఆయన వద్ద, తాను అప్పగించిన సంఘ నిర్వహణ బాధ్యతను కాచుకొనునట్లు పౌలు అడుగుచున్నారు. పౌలు అపోస్తలుడు రెండవసారిగా రోమాలో చెరలో నిర్బంధించబడినప్పుడు అయన తనయొక్క రెండవ పత్రికను తిమోతికి వ్రాసెను. అందులో తిమోతిని తనయొద్దకు రమ్మని ఆహ్వానించారు.

తనకు తరువాత తన యొక్క పరిచర్యను తిమోతికి చక్కగా చేసి ముగించును అని, ఆయన మీద పౌలు కలిగియున్న నమ్మకమును, రెండవ పత్రికలో మనము స్పష్టముగా చదువుచున్నాము. (నీకు అప్పగింపబడిన ఆ మంచి పదార్థమును మనలో నివసించు పరిశుద్ధాత్మ వలన కాపాడుము' 2 తిమోతి 1:14) అని ఆయనకు అప్పగించబడిన పరిచర్యను కాపాడుకొనునట్లు పౌలు సలహానిచ్చుచున్నాడు.

పౌలు మరణకరమైన స్థితిలో ఉన్నప్పుడు పికేలు, ఎర్మోకేన, తేమా మరియు అలేక్సంద్రియ చేయివిడిచినప్పుడు ఆయన తిమోతి మీద ఉంచియున్న ఎక్కువ ప్రేమ నమ్మకము యవ్వనస్థుడైన తిమోతికి ఇంకా ఎక్కువ ఉద్వేకమును ఇచ్చియుండవచ్చును కదా? ఇతను చివరి వరకు పౌలు చేతికర్రగా ఉండెను అని సందేహము లేదు.

**చూడండి friends! మన తిమోతి పౌలు ప్రతి యొక్క సంతోషములోను, దుఃఖములో, హెచ్చుదలలోను, తగ్గింపుదలలోను, పోరాటములలో, సమస్యలలోను తోడుగానే ఉండియుండెను. పౌలుతో మిగతా సేవకులు ఉన్నారు; కాని వారిలో కొందరు సమస్యలను పోరాటాములను చూసి పౌలును వదిలి వేరుపడిపోయారు. చివరివరకు అన్ని పరిస్థితిలోను తిమోతి పౌలుకు చేదుడుగా ఉండినందువల్లనే, తనకు తరువాత ఈ పరిచర్యను ఆయన బాగా చూచుకొనును అని నమ్మకము పౌలుకు ఉండెను. మనము ఈ అంత్యకాలములో ఉజ్జీవము కొరకు ప్రయాసపడుచున్న దేవునియొక్క చిత్తమును నెరవేర్చుచున్నటువంటి సేవకులతో కలిసి చేదోడుగా దేవుని చిత్తము నెరవేరుటకు పనిచేద్దాము.**

- వీర శకం కొనసాగును…


# నైనుగా నరకం!

భాగం – 7

Hello Friends, మనలను నరకమునకు తీసుకొని వెళ్ళుటకు సాతాను ఉంచే ఉచ్చే పాపము. అందులో ఒక ఉచ్చయినటువంటి ఉదాసీనము గురించి గడచిన నెల స్పష్టముగా తెలుసుకున్నాము, సాతాను చేతిలోను ఇంకొక ఉచ్చయినటువంటి ఆటంకములను గురించి తెలుసుకున్నాము.

## అభ్యంతరములు

ఒకరు వెళ్లవలసిన స్థలమునకు వెళ్లలేకుండునట్లు మార్గములో వచ్చే ఇబ్బందులను ఆటంకములు అని సాధారణముగా అంటారు. కాని, లేఖనము ప్రకారము, ఒకనియొక్క చూపు, మాటలు, నడత, చేతలు మరొకరిని పాపము చేయుటకు ప్రేరేపించుచుండినట్లయితే దానిని అభ్యంతరము అనబడుతుంది. అలా చేసేవారిని అభ్యంతరములు కలిగించేవారు అని లేఖనము చెప్పుచున్నది.



ఇంకా చెప్పాలంటే, పరలోకము వెళ్లుటకు సిద్ధపడుచున్నటువంటివారిని మన యొక్క నడతలు చేతలద్వారా పాపము చేయుటకు ప్రేరేపించి వారిని పరలోకము వెళ్లలేకుండా అభ్యంతరపరచుట. మొదటగా అభ్యంతరము ఒక పాపము అన్నదానిని గ్రహించవలెను. 'అక్రమమైనటువంటి అభ్యంతరము' అని లేఖనము చెప్పుచున్నది. (యెహె.14:3,4,7).

అభ్యంతరములు మిక్కిలి ఆపదకరమైనవి, ఏలయనగా అది మరొకరిని పాపములో పడద్రోయును. ఈ అభ్యంతరము అనే పాపమును అనేకులు తెలిసి తెలియకుండా చేయుచున్నారు.

- దుప్పటి కప్పుకొనకుండా బయటికి వెళ్లే అమ్మాయిల వల్ల అబ్బాయిలకు అభ్యంతరము.
- లంచము తీసుకొనకుండా నిజమైన ప్రభుత్వ అధికారికి తన కార్యములకు జరుపుకొనుటకు లంచము ఇచ్చేవారివలన అభ్యంతరము.
- మద్యపాన అలవాటు లేని ఒకరిని మద్యపానమును త్రాగుటకు ఇచ్చే స్నేహితులవలన అభ్యంతరము.
- మొబైల్ ఉపయోగించేటప్పుడు వచ్చే అనవసరమైన అశ్లీలమైన ప్రకటనలవలన అభ్యంతరము. ఇలా అనేక విషయములను చెప్పుకుంటూ వెళ్లవచ్చును.

చూడండి, యేసు తనయొక్క సిలువ శ్రమలను గురించి శిష్యుల వద్ద ముందుగా తెలియజేసినప్పుడు పేతురు యేసు వద్ద "మీకు ఇలా జరుగకూడదు అని ఇక మీదట ఇలా మాట్లాడకూడదు" అని గద్దించినప్పుడు, యేసు పేతురును చూసి "నీవు నాకు అభ్యంతరకరముగా ఉన్నావు" అనెను. యేసు శ్రమనొంది మరణించి సజీవుడై లేవవలెను అనేది దేవుని చిత్తము. కాని పేతురు దేవుని చిత్తమును నెరవేర్చుటకు అభ్యంతరముగా ఉన్నారు. (మత్తయి. 16:29-33).

మనము ఎప్పటికి ఎదుటి వారికి అభ్యంతరకారణముగా ఉండకూడదు అని యేసు నేర్పించియున్నారు. చూడండి, యేసు జీవించిన కాలములలో, రోమీయుల ప్రభుత్వం చేసినందువలన, అన్యులు కాని యూదులు పన్ను చెల్లించవలసిన నిర్బంధం ఉండేది. కాని నిజాన్నికి ఇశ్రాయేలు దేశము ప్రజలు పన్ను చెల్లించుటకు అవసరములేదు. యేసు కూడ యూదుడైనందువలన పన్ను చెల్లించవలసిన

అవసరములేదు. కాని మరొకరికి అభ్యంతరముగా ఉండకూడదని పన్ను చెల్లించెను (మత్తయి. 17:24-27).

## లేఖనము చెప్పే సలహా:

1. మనము జీవించే సమాజములో (మనలను చుట్టుకొనియున్నవారు), సంఘమునకు (విశ్వాసులకు) నిరభ్యంతరకారణముగా ఉండవలెను (1 కొరింథీ. 10:33).

2. ఆహారములో కూడ మరొకరికి అభ్యంతరము కలిగించకూడదు (రోమీ 14:20).

3. అభ్యంతరము కలుగజేసేవారి గురించిన హెచ్చరికగా ఉండవలెను. (రోమీ 16:17).

## అభ్యంతరములు కలిగించే వారికి విధించే శిక్ష:

ఏ మనుష్యుని ద్వారా అభ్యంతరము కలుగుచున్నదో వానికి అయ్యో! అని లేఖనము చెప్పుచున్నది. అయ్యో అనబడే మాట శాపమును సూచించును. అభ్యంతరము కలిగించిన యెడల మొదటగా శాపము, మరల మరణము సంభవించును, చూడండి, ఇశ్రాయేలు పిల్లలు అరణ్యములో ప్రయాణము చేసేటప్పుడు వారు విగ్రహమునకు ప్రతిష్ఠించినదానిని తినుటకును, వేశ్యరికము చేయుటకును వారిని పాపము చేయించుటకు అభ్యంతరము కలుగుటకు కారణమైన బిలాము కత్తిచేత మరణించెను (ప్రకటన. 2:14; సంఖ్యా. 31:8). ఈ అభ్యంతరము అనే పాపము మనము జీవించేటప్పుడు మాత్రము మనకు ప్రభావమును తీసుకొని రాకుండా, మనము మరణించిన తరువాత మన ఆత్మను నరకమునకు తీసుకొని వెళ్ళుటకు **శక్తికలిగినది.**

**"నాయందు విశ్వాసముంచు ఈ చిన్న వారిలో ఒకనిని అభ్యంతరపరచువాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటిరాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు." (మత్తయి 18:6).**

మనము జీవించుచుండిన ఈ అధునిక ప్రపంచములో, యవ్వనస్థులైన మనము fashion, trend అనే పేరులో మరొకరికి అభ్యంతరకారణముగా ఉన్నామో అని, పరిశీలించి చూసుకొనుట అవసరము. Low-hip pants తొడుగుకొనుట, అశ్లీలము మరియు tight గా వస్త్రములను తొడుగుకొనుట, tattoo గుచ్చుకొనుట, సినిమా పాటలు వినుట పాడుట మాత్రము కాకుండా, తెగింపుతో దానిని whatsappలో status వేయుట, instaలో reels నటించుట, theatre వెళ్ళి సినిమా చూచుట, churchకు ఆలస్యముగా వచ్చుట, ఆరాధన సమయములో mobile phoneవినియోగించుట వంటి కార్యములను చేయుట ద్వారా, "వీరే ఇటువంటి నడుచుకొనునప్పుడు నేను చేస్తే తప్పేంటి" అని అనేక సమయములలో క్రొత్తగా యేసయ్యను



అంగీకరించినవారిని విశ్వాసములో ధృఢముగా ఉన్నవారిని కూడ అభ్యంతరమునకు మనము పెద్దగా మార్గము తెరుస్తున్నాము. అంతేకాదు అన్యులు యేసయ్యను అంగీకరించకుండా అనేక కారణములు ఉండినను అందులో ప్రధాన కారణము క్రైస్తవులు వారియొక్క సాక్ష్యములేని జీవితమే.

**దీనిని చదువుచున్న యవ్వనసహోదరుడా, సహోదరి, ఒకవేళ ఇన్ని రోజులు నీవు జీవించిన జీవితము ద్వారా మరొకరి అభ్యంతరమునకు ఏదో ఒక విధముగా నీవు కారణముగా ఉండియుండినట్లయితే 'ఇక మీదట నా పద్ధతులు, నడతల ద్వారా మరొకరికి అభ్యంతరము కలిగించకుండా ఉంటాను' అని నేడు నిర్ణయించుకొనండి (రోమా 14:13). సాతానైనవాడు "అభ్యంతరము" అనే పాపమును చేయునట్లు చేసి నైసుగా మనలను నరకమునకు తీసుకొని వెళ్లుటకు తీవ్రముగా పనిచేయుచున్నాడు. కాబట్టి ఈ హెచ్చరికను గ్రహించి ఈ పాపము ద్వారా కలిగే నరక శిక్షకు తప్పించుకొనండి.**

**Okay Friends, వచ్చే నెల నరకమునకు హేతువైన వేరొక పాపమును గురించి మనము తెలుసుకుందాము..**



# NISUIN BERIYTH

## (వివాహ నిబంధన)

### భాగం – 7



గడచిన నెలలలో దేవుని చిత్తమును అడ్డగించుటకు ప్రయత్నించే ఆటంకములు గురించి ధ్యానించాము. ఈ శీర్షికలో మీ యొక్క వివాహమునకు అవసరమైన చక్కనైన సలహాలు గురించి ధ్యానించబోవుచున్నాము.

ఒక వేళ రెండు లేదా మూడు సంబంధాలు ఒకే సమయములో వచ్చునప్పుడు, అన్ని కూడ మీకు తగినదిగా ఉండినట్లుగా తోచవచ్చును. కాని మంచిదైన ఒకటిని ఎంపిక చేయవలెను! ఏమి చేసేది? ఎవరి వద్ద సలహా అడిగేది అనే గందరగోళము మీ యొక్క మనస్సులో ఉండవచ్చును.

మనుష్యుల వద్ద వెళ్లి సలహా అడుగకుండా, మిమ్మల్ని సృజించిన దేవుని వద్ద వెళ్లి సలహాలను అడగండి. ఆయనకే 'ఆలోచన కర్త' అనే పేరు కలదు (యేషయా 9:6). మీ కొరకు ఒక రోజును పరిశుద్ధ ఉపవాస రోజుగా నియమించుకొనండి. మీ యొక్క గది తలుపును మూసి మీ యొక్క విషయములను అన్ని యేసుక్రీస్తు వద్ద చెప్పండి. సరైన జీవిత భాగస్వామిని ఎంపిక చేయుటకు ఆయనే సహాయము చేయునట్లు ఆయన సన్నిధిలో బ్రతిమలాడండి. ఆయనే మిమ్మల్ని సృజించిన వాడు. మీ యొక్క శరీరములో నుంచి ప్రక్కటెముకను తీసుకొని ఏ అమ్మయిని సృజించారో, లేదా ఎవరి వద్ద తీసిన ప్రక్కటెముక వలన మిమ్మల్ని సృజించారో సరిగ్గా అమర్చుటకు ఆయన ఒక్కరి ద్వారానే అవుతుంది. వివాహమును ఎదురుచూస్తున్నటువంటి యవ్వనస్థులు మొదటగా సృష్టి కర్తవద్ద సలహాను అడగవలెను. ప్రభువు నా కొరకు సమస్తము చేసి ముగించును అని ఆయనను విశ్వసించవలెను.

మీరు మీ జీవితములో అన్ని ఆశీర్వాదములను పొందుకొని సమృద్ధిగా, సంతోషముగా జీవించవలెనని మొదటగా కోరుకొనే వారు దేవుడే. ఆయనకు తదనంతరము మీ యొక్క సంతోషమైన జీవితము మిక్కిలి కోరుకునేవారు మీ యొక్క తల్లిదండ్రులే. మీ యొక్క మంచి జీవితము కొరకు ఎక్కువ త్యాగమును చేసేవారు కూడ వారే.

**పలువిధములైన బలహీనత, వేదన సహించి మిమ్మల్ని కని పెంచిన తల్లి:**

- నచ్చిన ఆహారమును వండుటలోను ఆ ఆహారమును తినిపించుటకు, పలు స్థలములకు తీసుకొని వెళ్లి తమాషా చూపించి తిని సంతోషించిన తల్లి యొక్క పనులు.
- నిద్రపుచ్చేదానికి గంటలకొలదిగా నిలబడి ఉయ్యాలను ఊపిన పనులు.
- అస్వస్థ సమయములో నిద్రను త్యాగము చేసిన రాత్రంతా మెలకువగా ఉండి చూసుకొనిన పనులు.




## కుటుంబములో ఆదాయము కొరకు రాత్రి-పగలు మరచిపోకుండా సంపాదించిన తండ్రి:

- నచ్చిన ఆహారము, నచ్చిన వస్త్రము, నచ్చిన ఆట వస్తువులు అని అడిగినదానినంతా తీసి ఇచ్చి సంతోషపరచిన తండ్రి యొక్క పనులు.
- ప్రతి ఒక్క టీకా తప్పకుండా వేయవలసిన రోజులో జ్ఞాపకముగా వేసిన పని.
- అంతేగాక, ఊరిలోనే మంచి పాఠశాల, మరియు మంచి ట్యూషన్ సెంటర్, మంచి కళాశాల అని వెదకి వెదకి ఎంపిక చేసి డబ్బును డబ్బుగా చూడకుండా, చదువు కొరకు, ఖర్చు చేసిన పని.



ఇన్ని వసతులను చూసి చూసి ఇచ్చిన తల్లిదండ్రులు, జీవిత భాగస్వామిని ఎంపిక చేసేటప్పుడు “మిక్కిలి మంచివాటిని” ఎంపిక చేస్తారు అని పిల్లలు తల్లిదండ్రులను నమ్మవలెను.

నేడు యవ్వన వయస్సు వచ్చినవెంటనే, అనేక పిల్లలు కన్నవారిని గౌరవించుటలేదు. “నా జీవితము, నేను జీవించేటప్పుడు, మీకేమి?” అని, కుటుంబమునకే నచ్చని మంచి గుణము, తగిన చదువు, మంచి ఉద్యోగము  ఏదీ లేని వ్యక్తులను, మొహమును మాత్రము చూసి వివాహము చేసుకుంటున్నారు. తరువాత కొన్ని నెలలోనే విడాకులు అనే పేరులో తమ జీవితమును పోగొట్టుకొని, కుటుంబములో ప్రశాంతతను చెరుపుచున్నారు. మీ కన్నవారి వద్ద మనస్సు విప్పి మాట్లాడండి. మీ యొక్క కోరికను, ఎదురుచూచుటను వారి వద్ద పంచుకొనండి. ముందుగానే మీ జీవితమును కోరి మీ యొక్క క్షేమము కొరకు శ్రమించినవారు, ఖచ్చితముగా జీవిత భాగస్వామిని ఎంపిక చేయుటలో పలువురి వద్ద కలిసి ఆలోచించి ‘మిక్కిలి మంచివాటిని ఎంపికచేసేదరు.



నీకు క్షేమము కలుగునట్లు భూమి మీద దీర్ఘకాలము జీవించునట్లు నీ యొక్క తల్లిదండ్రులను సన్మానించును అని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. మీరు మీ యొక్క కన్నవారిని గౌరవించి వారిని కలిసి ఆలోచించి వారికి లోబడి నడుచుకొనునప్పుడు, మీ యొక్క పరమ తండ్రి మీ యొక్క చర్యలో సంతోషించి మిమ్మల్ని ఆశీర్వదించును.

పరిశుద్ధ గ్రంథములో, దావీదు అనే రాజు తన యొక్క 40 సంవత్సరపు పరిపాలన కాలములో ఎదుర్కొనిన అన్ని యుద్ధములలోను విజయమును పొందుకొనెను. ఏలయనగా యుద్ధమునకు వెళ్లెదనా? వద్దా? ఎలా వెళ్లవలెను? ఎప్పుడు వెళ్లవలెను? అని ప్రతి ఒక్క విషయమును ప్రభువు వద్ద అడిగి సలహాను పొందుకొనిన తరువాత చేసాడు. అందువలన అన్నింటిలోను జయమును పొందుకొన్నారు.

కాని ‘సౌలు రాజుయొక్క అల్లుడగుట దేవుని చిత్తమా?’ అని ఆయన దేవుని వద్ద అడుగలేదు. మీకాను తన జీవిత భాగస్వామిగా అంగీకరించవచ్చునా అని దేవుని వద్ద విచారించలేదు. కన్నవారి వద్ద కూడ కలిసి మాట్లాడలేదు. దావీదు రాజుయొక్క అంతఃపుర జీవితములో తోడుగా ఉండుటకు కోరుకొనిన మీకా. సౌలుకు భయపడి అంతఃపురమును వదిలి పరుగెత్తి వెళ్లే పరిగెత్తే పరిస్థితిలో దావీదుతో ప్రయాణించలేదు. ఒక వేళ మీకా దావీదు రాజు యొక్క మొదటి భార్యగా తన యొక్క స్థానములో సక్రమముగా ఉండినట్లయితే, దావీదుకు పలు భార్యలు వచ్చే పరిస్థితి కలిగియుండేది కాదు. అనేక పిల్లలచేత ఆయన పడిన పాట్లు, ఎదుర్కొనిన అవమానములు, దాటుకొని వెళ్లిన కఠిణకరమైన ఒకవేళ సంభవించియుండదు. ఇశ్రాయేలు ప్రజలకు సామర్థ్యముకొలది మంచి పాలన అందించిన ఒక మంచి రాజుచేత, గృహము మధురముగా మార్చుకొనుటకు సాధ్యపడలేదే… ఎందుకు?... ఆలోచించెదరు !

(ప్రారంభమగును)

# చరవాణిని నియంత్రించు !

నమస్కారం స్నేహితుల్లారా! వేగముగా ఎదుగుతూ వస్తున్న ఈ Technology ప్రపంచములో, మనము క్రొత్తదిగా అనేక విషయములను నేర్చుకొన వలసిన పరిస్థితి కలుగుచున్నది. ఈ 'చరవాణిని నియంత్రించు' శీర్షిక ద్వారా ఇంతవరకు Cloud storage గురించిన కొన్ని విషయములను నేర్చుకొన్నారు. అది మీ యొక్క పాఠశాల, కళాశాల మరియు ఉద్యోగము చేసే స్థలములకు ఎలా సహకరించును అన్నదానిని నేర్చుకొన్నారు. దానిని తప్పించవలసిన స్థలములలో Cloud storage ఎలా సహకరించును అని మీరు తెలుసుకొనుటకు ఆసక్తితో ఉన్నారా? ఉదాహరణకు రైలు ప్రయాణములో ఉన్నప్పుడు original ID proof తీసుకొని వెళ్లుటకు మరచిపోయి దానికి అపరాధము చెల్లించి, 'ఛ… ఇది Phoneలో చూపించే విధముగా ఉంటే బాగుండునే' అని ఆలోచించిన సంఘటన కలదా? అలా అయితే మీ కొరకైనదే DigiLocker అనే చరవాణి. దీనిని గురించి ఉపయోగకరమైన విషయమే ఈ శీర్షికలో మీరు చూడబోవుచున్నారు.

DigiLocker అనేది డిజిటల్ ఇండియా ప్రణాళికలో భాగముగా ఇండియాలో పరిచయము చేయబడిన చరవాణి ప్రాసెసర్ అవుతుంది. ఈ డిజిటల్ లాక్కరులో డాటాను సేకరించి ఉంచుకొనుటకును, అవసరమైనప్పుడు దానిని ఉపయోగించుటకును, సరిచూచుటకును అవుతుంది. డిజిలాక్కరులో ముఖ్యమైన డాటాలు పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్ కార్డు, పాఠశాల మార్కుషీటు, ఇన్సురెన్స్ పాలసీ ధృవీకరణ పత్రములు అని అన్నింటిని డిజిటల్ పద్ధతిలో భద్రపరచుటకు సాధ్యపడుతుంది.

ఇందువలన డాటాను ఎల్లప్పుడు చేతిలో ఉంచుకొనవలసిన అవసరము లేదు. అవసరమైన సమయములో డిజిలాక్కరులోనుండి తీసుకొని ఉపయోగించుకొనవచ్చును. అనగా డిజిలాక్కరు వాలెట్టులో పొందుపరచబడియున్న మీ యొక్క డ్రైవింగ్ లైసెన్సు ట్రాఫిక్ పోలీసు వారు అడుగే సమయములో చూపించుటకు అవుతుంది. అన్ని డాటాలను ఒకే స్థలములో భధ్రముగా ఉంచుకొనుటకు అవుతుంది. ప్రాకృతిక వైపరీత్య సమయములో ముఖ్యమైన పత్రములను కోల్పోవుట సంభవించునప్పుడు ఈ డిజిలాక్కరు వసతి చేయినందిస్తుంది.




## సరే ఈ లాక్కరును ఎలా ఉపయోగించుట అని అడుగుచున్నారా?

www.digilocker.gov.in/ అనే వెబ్ సైటులో మీ యొక్క మొబైల్ నెంబరు మరియు ఆధార్ సంఖ్యను ఉపయోగించి DigiLocker walletకు అభ్యర్థించవచ్చును. లేదా ఆండ్రాయిడ్/ ఐ ఫోన్ చరవాణిలోను play store /App Store ద్వారా దీనిని Download చేసి Register చేసుకొనవచ్చును. ఆధారుతో పాటు నమోదుచేయబడిన మొబైల్ సంఖ్య మీ వద్ద లేదంటే, దగ్గరలోగల క్రమబద్ధీకరణ ఆధార్ నమోదు కేంద్రములో దానిని నవీకరించుకొని దాని తరువాత డిజిలాక్కరుకు అభ్యర్థించవచ్చును.

అందులో అడిగే సమాచారమును నమోదు చేసిన తరువాత, మీరు Security Pin తయారుచేసి, మీ యొక్క ఈ-మెయిల్ ఐడీని అందులో ఉంచవలెను. ఈ పద్ధతి ముగిసినవెంటనే, మీరు ఒక Login ID మరియు Password-ఐ తయారుచేయవలెను. దాని తరువాత అవసరమయిన సమయములో డిజిటల్ లాక్కరును వినియోగించుటకు అవుతుంది.

**Okay friends, ఈ నెల tech info మీకు ఉపయోగకరమైనదిగా ఉంటుంది అని నమ్ముచున్నాము. ఇంకా వచ్చే నెల ఇంకొక infoతో మిమ్మల్ని కలుసుకుంటాను. Bye!**